# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక న్యూస్

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రాంలో అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 ఆదివారం 03 నవంబర్ 2024

Digital Edition


# రాజులు నిర్మించని ప్యాలెస్ రుషికొండ

## గుండె చెదిరిపోయే నిజాలు బయటికొస్తున్నాయి: చంద్రబాబు

ప్రజా గొంతుక డెస్క్ ఒక ముఖ్యమంత్రి విలాసం కోసం పర్యావరణాన్ని విధ్వంసం చేసి ప్యాలెస్ కట్టుకోవడం ఎక్కడా చూడలేదని సీఎం చంద్రబాబు ఆవేదనవ్యక్తంచేశారు.: ఒక ముఖ్యమంత్రి విలాసం కోసం పర్యావరణాన్ని విధ్వంసం చేసి ప్యాలెస్ కట్టుకోవడం ఎక్కడా చూడలేదని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వం హయాంలో రుషికొండపై నిర్మించిన భవనాలను మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం చంద్రబాబు పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.“ఎవరూ కలలో కూడా ఊహించనిది జరిగింది. ఒక వ్యక్తి విలాసవంతమైన జీవితం కోసం ఏవిధంగా కార్యక్రమాలు చేస్తాడనేది ఇక్కడి భవనాలు చూశాకే తెలిసింది. గుండె చెదిరిపోయే నిజాలు బయటకు వస్తున్నాయి. గతంలో.. మీడియా, ఇతరులు ఎంత ప్రయత్నించినా రుషికొండపై ఏం చేస్తున్నారో తెలియకుండా చేశారు. ఎన్జీటీ, హైకోర్ట కేంద్ర ప్రభుత్వాన్ని మభ్యపెట్టారు. ఒక రాష్ట్ర ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ఏ విధంగా చేయగలరో అనే దానికి ఇక్కడి పరిస్థితి ఒక ఉదాహరణ. నేను, నా మిత్రుడు పవన్ కల్యాణ్ కూడా ఇక్కడకు రావాలని ప్రయత్నించాం. ఎవరినీ రానీయకుండా చేశారు. ఇవాళ ఇక్కడ ఏం జరిగిందో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది.. ఆ అధికారం ప్రజలే మాకు ఇచ్చారు. రుషికొండ బీచ్.. విశాఖలోనే అత్యంత అందమైన ప్రాంతం. భవనాల్లో ఎక్కడ కూర్చున్నా సముద్రం వ్యూ కనిపించేలా కట్టారు.పూర్వం రాజులు, చక్రవర్తులు కూడా ఇలాంటి భవనాలు నిర్మించుకోలేదు”“ఒక వ్యక్తి తన స్వార్థం కోసం ఇలాంటి పనులు చేశారు. ఇలాంటి విలాసవంతమైన భవనాలు నిర్మిస్తున్నారని ఊహించలేం. ప్రజాధనంతో ఇలాంటి భవనాలు కట్టుకోవడం దారుణం. ఈ భవనాలు చూసి ఆశ్చర్యం, ఉద్వేగం కలిగింది. బాత్ టబ్ కోసం రూ.36లక్షలు ఖర్చు చేశారు. ఫ్యాన్సీ ఫ్యాన్లు పెట్టారు. ఇలాంటి షాండ్లియర్లు కూడా నేనెక్కడా చూడలేదు. భవనాలకు మార్బుల్స్ విదేశాల నుంచి తీసుకొచ్చారు. చాలా దేశాలు తిరిగా.. ఎంతో మంది నేతలను చూశాను కానీ, ఎవరూ ఇలాంటి ప్యాలెస్లు కట్టుకోలేదు. ఢిల్లీ పెద్దలు కూడా విశాఖలో నేవీ గెస్ట్ హౌస్లోనే ఉన్నారు. పర్యాటకశాఖ కోసమే నిర్మించామని అనేకసార్లు చెప్పారు. పేదలను ఆదుకుంటామనేవారు ఇలాంటివి కట్టుకుంటారా” అన్నారు.



# మోడీజీ చేతులు జోడించి అడుగుతున్న..

ప్రజా గొంతుక డెస్క్ తమ రాష్ట్రానికి అందాల్సిన బకాయిలు వెంటనే అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఝార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ కోరారు. వాటి ఆలస్యం కారణంగా తమ ప్రజలునష్టపోతున్నారన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్లకు చేతులు జోడించి అభ్యర్థించారు. అసెంబ్లీ ఎన్నికల వేళ.. రాష్ట్రంలో అగ్రనేతలు పర్యటించనున్న నేపథ్యంలో సోరెన్ ఎక్స్ వేదికగా ఈ మేరకు పోస్ట్ చేశారు. అలాగే ప్రధానికి రాసిన లేఖను పంచుకున్నారు.‘ప్రధాన మంత్రి, హోంమంత్రి రాష్ట్రానికి వస్తున్నారు. ఝార?ండ్కు రూ.1.36లక్షల కోట్లు బొగ్గు బకాయిలను క్లియర్ చేయమని మరోసారిని చేతులు జోడించి అభ్యర్థిస్తున్నాను. రాష్ట్రానికి ఈ మొత్తం చాలా కీలకం. భాజపా ఎంపీలు సైతం బకాయిలు వచ్చేందుకు కృషి చేయాలి’ అని పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రధానికి రాసిన లేఖను సైతం పోస్ట్ చేశారు.అభ్యర్థిస్తున్నాను. రాష్ట్రానికి ఈ మొత్తం చాలా కీలకం. భాజపా ఎంపీలు సైతం బకాయిలు వచ్చేందుకు కృషి చేయాలి’ అని పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రధానికి రాసిన లేఖను సైతం పోస్ట్ చేశారు.ప్రధానికి రాసిన లేఖలో.. ‘బొగ్గు కంపెనీల నుంచి మాకు రూ.1.36లక్షల కోట్లు రావాలి. చట్ట నిబంధనలు, న్యాయపరమైన ప్రకటనలు ఉన్నప్పటికీ బొగ్గు కంపెనీలు ఎటువంటి చెల్లింపులు చేయడం లేదు. రాష్ట్రం లేవనెత్తిన న్యాయమైన డిమాండ్ చెల్లింపులో ఈ జాప్యం ప్రజలకు కోలుకోని నష్టాన్ని కలిగిస్తోంది’ అని పేర్కొన్నారు.



# నేను నోరు విప్పితే

## భారాస వాళ్లు ఇబ్బంది పడతారు



ప్రజా గొంతుక డెస్క్ భారాస నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. “మూసీ ప్రక్షాళన కోసం భారాస ప్రణాళికలు చేయలేదా? ఆ ప్రణాళిక వద్దని నేను చెప్పలేదా? అప్పటి విషయాలన్నీ ఇప్పుడు బయటపెట్టాలా? నేను నోరు విప్పితే భారాస వాళ్లు ఇబ్బంది పడతారు. ఇళ్లు కదల్చకుండా మూసీ ప్రక్షాళన చేస్తే స్వాగతిస్తాం. భారాస విధానాలు స్థిరంగా ఉండాలి. ఆ పార్టీకి జీహెచ్ఎంసీలో ఎక్కువ సీట్లు మా చలవే. ఎంఐఎం మద్దతుతోనే ఎక్కువ సీట్లు వచ్చాయి. 24 మందిని మార్చి ఉంటే భారాస మళ్లీ గెలిచేది. అప్పట్లో ఆ పార్టీ నేతలకు అహంకారం ఉండేది.ఎక్కువ మంది సంతానం ఉండాలని చంద్రబాబు, స్టాలిన్ అంటున్నారు. అదే విషయాన్ని నేను చెప్పి ఉంటే రాద్ధాంతం చేసేవారు. దక్షిణ భారత్లో జననాల రేటు తక్కువగా ఉందని చంద్రబాబు గుర్తించారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాదికి నష్టం. అసెంబ్లీ, లోక్సభ స్థానాల సంఖ్య తగ్గుతుంది. బాగా పనిచేసిన రాష్ట్రాలను ప్రోత్సహించకుండా శిక్షిస్తే ఏం లాభం? ” అని అసదుద్దీన్ ప్రశ్నించారు.

# వెలుగు కాదు నింపేది చీకట్లే..



ప్రజా గొంతుక డెస్క్ కూటమి ప్రభుత్వంలాంఛనంగా ప్రారంభించిన మూడు ఉచిత గ్యాస్సిలిండర్ల పథకంపై ఏపీసీసీ చీఫ్వైఎస్ షర్మిలా రెడ్డి స్పందిస్తూ.. ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తూ పేద కుటుంబాల్లో దీపం పెట్టామని గప్పాలు కొట్టుకుంటున్న కూటమి సర్కార్... విద్యుత్ సర్దుబాటు చార్జీలతో మరోవైపు వాతలు పెడుతోందని మండిపడ్డారు. “ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కోవడం అంటే” ఇదే మరి అంటూ ఎద్దేవా చేశారు.ఉచిత సిలిండర్ల పథకం కింద ఏడాదికి ఇచ్చేది రూ.2685 కోట్లు ఖర్చు అవుతుంటే... ప్రజల దగ్గర నుంచి కరెంటు బిల్లుల రూపంలో ముక్కుపిండి అదనంగా వసూలు చేసేది రూ.6 వేల కోట్లు అని అన్నారు. ఇంకా రూ.3 వేల కోట్లు ప్రజలపైనే అదనపు భారం పడుతుంది కదా అని అన్నారు. దీపం – 2 కింద వెలుగులు పక్కన పెడితే.. కరెంటు బిల్లుల రూపంలో కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం నింపేది కారు చీకట్లు అంటూ వ్యాఖ్యలు చేశారు.గత వైసీపీ చేసిన పాపమే ఇదని.. ఈ ప్రభుత్వానికి సంబంధం లేదని, బిల్లుల వసూళ్లకు అనుమతి ఇచ్చింది ఏపీఈఆర్సీ తప్ప.. మేము కాదంటూ ప్రభుత్వ పెద్దలు చెప్తున్నవి కుంటి సాకులు తప్ప మరోటి కాదన్నారు. గత ప్రభుత్వం 9 సార్లు చార్జీలు పెంచిందన్నారు. తాము అధికారంలోకి వచ్చాక.. ఒక్క రూపాయి కూడా అదనపు భారం మోపమని.. అవసరం అయితే 35 శాతం చార్జీలు తగ్గిస్తామని హామీలు ఇచ్చారని గుర్తుచేశారు.

# యూనివర్సిటీల గౌరవాన్ని పెంచాలి..



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను సమూలంగా ప్రక్షాళన చేసి.. దెబ్బతిన్న వ్యవస్థలను పునరుద్ధరించాలని కొత్త వైస్‌ఛాన్సలర్లకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. కొత్తగా నియమితులైన ఉపకులపతులు సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కొంతకాలంగా యూనివర్సిటీలపై నమ్మకం తగ్గుతోందని, మళ్లీ విశ్వాసం పెంచేలా పనిచేయాలన్నారు.వ్యవస్థల పునరుద్ధరణకు ఏం చేయాలో అధ్యయనం చేయాలని ఉపకులపతులకు సీఎం సూచించారు. యూనివర్సిటీల్లో ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర అధ్యయనం కోసం అవసరమైతే కన్సల్టెన్సీలను నియమించుకొని నివేదిక తయారు చేసుకోవాలన్నారు. ఒత్తిళ్ల ప్రభావంతో వీసీలను నియమించలేదని.. ప్రతిభ, సామాజిక సమీకరణలనే పరిగణనలోకి తీసుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వీసీలు బాగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని.. తప్పులు చేస్తే ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. మంచి పని చేయడానికి వైస్ ఛాన్సలర్లకి స్వేచ్ఛ.. ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. గతంలో వీసీలను విద్యార్థులు ఏళ్ల తరబడి గుర్తు పెట్టుకునే వారని.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదని సీఎం వ్యాఖ్యానించారు. విశ్వవిద్యాలయాల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాలపై దృష్టి పెట్టాలని.. విద్యార్థులను గమనిస్తూ అవసరమైన వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి సూచించారు.

# ఐదేళ్లు సీఎంగా రేవంత్ రెడ్డినే



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ సీఎం కుర్చీ మార్పు వార్తలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక కామెంట్స్ చేశారు. ప్రతిపక్షాలు ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి పీరియడ్ ఇంకా నాలుగేండ్ల ఒక నెల ఉందని.. పూర్తి కాలం రేవంత్ రెడ్డినే సీఎంగా ఉంటారని స్పష్టం చేశారు.

# వాటర్ తో నడిచే బైక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆటో రంగంలో కొత్త ఆవిష్కరణలు చోటుచేసుకుంటున్నాయి. పెట్రోల్, సిఎన్‌జి, ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల తర్వాత, ఇప్పుడు నీటితో నడిచే స్కూటర్ల వంతు వచ్చింది. ఈ సంవత్సరం, భారత్ మొబిలిటీ ఎక్స్‌పో 2024లో జాయ్ ఈ-బైక్ దాని నీటితో నడిచే స్కూటర్‌ను ప్రదర్శించింది. ఇది చాలా చర్చనీయాంశమైంది. ఈ స్కూటర్ ఉత్పత్తికి సంబంధించి జాయ్ ఇ-బైక్ ఇంకా ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. మీడియా నివేదికల ప్రకారం ఈ స్కూటర్‌ను భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో మరోసారి పరిచయం చేయవచ్చు.నివేదికల ప్రకారం జాయ్ ఈ బైక్ మాతృ సంస్థ వార్డ్‌విజార్డ్ నిరంతరం హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్, ఎలక్ట్రోలైజర్ టెక్నాలజీపై పని చేస్తోంది. ఈ టెక్నాలజీ కింద ఈ స్కూటర్ నీటిపై నడుస్తుంది. భారతదేశంలో హైడ్రోజన్ సాంకేతికత విజయవంతమైతే, క్లీన్ మొబిలిటీలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.అంటే దీని రాక కాలుష్యాన్ని చాలా వరకు తగ్గించడంలో సహాయపడుతుంది. ఎందుకంటే ఈ స్కూటర్ డిస్టిల్డ్ వాటర్‌తో నడుస్తుంది. స్కూటర్ సాంకేతికత నీటి అణువులను విచ్ఛిన్నం చేస్తుంది. దాని నుండి హైడ్రోజన్ అణువులను వేరు చేస్తుంది. హైడ్రోజన్ వేరు చేసినప్పుడు స్కూటర్‌ను నడపడానికి హైడ్రోజన్ ఇంధనంగా ఉపయోగిస్తారు.కానీ ఇది ప్రారంభం మాత్రమే కాబట్టి అధిక పనితీరు గల వాహనాన్ని ఆశించవద్దు. ఈ నీటితో నడిచే స్కూటర్ టాప్ స్పీడ్ 25 కిలోమీటర్లు వరకు ఉంటుంది. దీనిని మరింత పెంచవచ్చు. ఇప్పుడు తక్కువ వేగం కారణంగా, దీన్ని నడపడానికి మీకు డ్రైవింగ్ లైసెన్స్ అవసరం లేదు. ఈ స్కూటర్‌లో పెడల్స్ కూడా అందించారు. కొన్ని కారణాల వల్ల దాని పరిధి అయిపోయినట్లయితే దానిని పెడల్స్ సహాయంతో కూడా ఆపరేట్ చేయవచ్చు.



# శివంపేట ఇంచార్జ్ ఎస్ఐ గా వెల్దుర్తి ఎస్ఐ రాజు బాధ్యతలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 02:

మెదక్ జిల్లా. శివంపేట మండల ఇంచార్జ్ ఎస్ఐ గా రాజు పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో శివంపేట ఎస్ఐ గా విధులు నిర్వహించిన దాసరి మహిపాల్ రెడ్డి బాధితులు ఇచ్చిన పిర్యాదులు పట్టించుకోకుండా, కేసులు నమోదు చేయకపోవడం, తదితరుల ఆరోపణలతో బదిలీ వేటు పడింది. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎస్ఐగా వెల్దుర్తి మండల కేంద్ర ఎస్ఐ రాజు మాట్లాడుతూ మండలంలోని శాంతిభద్రతల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మండల ప్రజలందరూ తనకు సహకరించాలని తెలిపారు.



# నవంబర్ 4న బీసీ కమిషన్ బృందం నల్గొండకు రాక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ జిల్లా:నవంబర్:02తెలంగాణ బీసీ కమిషన్ బృందం నవంబర్ 4న నల్గొండ కలెక్టరేట్ కు వస్తున్నారు నల్గొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రుద్రాక్ష నరసింహ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కులాలు ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ, సంచార జాతుల వారి రాజకీయ ఆర్థిక సామాజిక రిజర్వేషన్ కూర్పు పై కుల గణనాలపై బీసీ కమిషన్కు తగు సమాచారం ఇచ్చి సమగ్ర కుల గణనలో పార్టీలకు రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల వారు భాగస్వాములై ఉదయం 10 గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వినతి పత్రాల ద్వారా విజ్ఞప్తులను కమిషన్ దృష్టికి తీసుకెళ్లాలని నల్గొండ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కు చెందినవారు అధిక సంఖ్యలో పాల్గొని కమిషన్కు సహకరించాలని తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రాష్ట్ర నాయకులు తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెలుగు శంకర్,జిల్లా నాయకులు కామాల రాములు ,సుల్తాన్ పురం మాజీ ఉపసర్పంచ్ నగేష్ తదితరులు పాల్గొన్నారు



# లక్ష రూపాయల ఎల్వోసి పత్రాలను అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుకముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన శ్రీవిద్య అనే మహిళ అనారోగ్యంతో శస్త్ర చికిత్స నిమిత్తం నిమ్స్ ఆస్పత్రిలో చేరడంతో ఆమె భర్త మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను సంప్రదించి, ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించేందుకు సహాయం చేయాలని కోరారు. తక్షణమే మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ స్పందించి, ఇంఛార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష రూపాయల ఎల్.ఓ.సి ని మంజూరు చేయించారు. మంజూరైన లక్ష రూపాయల ఎల్వోసీ పత్రాలను సదరు భాదిత కుటుంబానికి శనివారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సచివాలయ ఆవరణలో అందజేశారు. ఆపద సమయంలో స్పందించి, తక్షణ సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు భాదిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇంచార్జులు వజ్రేష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.




# ప్రాథమిక ఉపాధ్యాయులను కులగణన నుండి మినాయింపు ఇవ్వాలి

మెదక్. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 2: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా తపస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి జిడ్డి ఎల్లం,చల్లా లక్ష్మన్ లు విలేకరులతో మాట్లాడుతూ కుల గణన నుండి ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని, ప్రాథమిక పాఠశాలకు వచ్చే విద్యార్థులను హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులు తీసుకొని వస్తారు అని, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులను వదిలిపెడితే వారు ఏక్కడికి వెళ్తారని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం సర్వే చేయించాలనుకుంటే అత్యవసర విభాగాలు మినహాయించి మిగిలిన అన్ని విభాగాల ఉద్యోగుల చేత పని చేయించి,రెండు రోజుల లో సర్వే చేయించవచ్చని వారన్నారు.గతంలో ఒకే రోజు సమగ్ర కుటుంబ సర్వే చేసిన సంగతి తెలిసిందే అని వారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మనేటి సంతోష్,కృష్ణ గౌడ్,నరేందర్ తదితరులు పాల్గోన్నారు.



# బెల్లంపల్లి లో సమగ్ర ఇంటి సర్వే షురూ

**బెల్లంపల్లి. ప్రజాగొంతుక న్యూస్, నవంబర్ 02:**

బెల్లంపల్లి పట్టణం : బెల్లంపల్లి పట్టణంలోని మొహమ్మద్ ఖాసీం బస్తీ 31 వార్డ్ లో కౌన్సిలర్ గెల్లి రాజలింగు ఆధ్వర్యంలో సామజిక, ఆర్థిక,విద్య, ఉపాధి,రాజకీయ, మరియు కుల సర్వే అట్టహసంగా మొదలైంది కౌన్సిలర్ రాజలింగు సర్వే అధికారి వెంకటేశ్వర్లు తో కలిసి వార్డులో ప్రతి ఇల్లు తిరుగుతూ సర్వే సకాలంలో పూర్తి చేయడానికి ప్రోత్సహస్తున్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మరియు 31 వార్డ్ నాయకులు ఎదునూరి శ్యామ్ పాల్గొన్నారు




# ప్రవీణ్ గ్యాస్ ఏజెన్సీ యూనియన్ అధ్యక్షులు గా చింతల నాగరాజు

**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లో కార్మిక నాయకులు చింతల నాగరాజు నివాసంలో ప్రవీణ గ్యాస్ ఏజెన్సీ కార్మికులు జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈసారి కూడా ఐదవ సారి యూనియన్ అధ్యక్షులుగా చింతల నాగరాజు ను కార్మికులందరూ ఎన్నుకోవడం జరిగింది. అదేవిదంగా బాడీ మెంబర్స్ కూడా కొత్తవారిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు అధ్యక్షుని ఐదో సార్ ఎన్నుకున్నందుకు కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు.కార్మికులు గ్యాస్ వినియోగదారులకు సరైన సమయంలో గ్యాస్ డెలివరీ చేసి కస్టమర్ల నుంచి గ్యాస్ కంపెనీకి మరి మేనేజ్మెంట్ కు మంచి పేరు తేవాలని కార్మికులకు సూచించారు. గ్యాస్ అనేది నిత్యావసర ఇందనం కాబట్టి అందుకని సమయానికి డెలివరీ చేసి కస్టమర్ మన్ననలు పొందాలని కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేందర్, గోపాల్ రావు, కమిటీ మెంబర్లు జిఎస్ మధుసూదన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకట్రాంరెడ్డి, రమేష్, రాము, కొండల్, రవి,రాజు, బుచ్చిరెడ్డి,గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు.



ప్రజా గొంతుక న్యూస్/రామగుండంసాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగిందని అన్నారు.మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ,ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-11-2024 నుండి 01-12-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు .డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి గారు తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-11-2024 నుండి 01-12-2024 వరకులి కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# ఉచిత నేత్ర శస్త్ర చికిత్స శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ తెల్లం






ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, లైన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఎన్.ఆర్.ఐ, వాసవి అసోసియేషన్ యు.ఎస్.ఎ వారి సహకారంతో ఉచిత నేత్ర శాస్త్ర చికిత్స శిబిరం కార్యక్రమ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కంటి చూపు తక్కువ ఉన్న వారిని పరీక్షించి అవసరమైన వారికి ప్రఖ్యాతి గాంచిన పుష్పగిరి కంటి ఆసుపత్రి, సికింద్రాబాద్ వారిచే ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారని తెలియజేశారు.బుధవారం అనగా 06-11-24, ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు మారుతి నర్సింగ్ కాలేజ్ కూనవరం రోడ్డు నందు నేత్ర శస్త్ర చికిత్సలు చేయబడునని తెలియజేశారు.ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలందరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎండి నవాబ్,రెడ్ క్రాస్ సభ్యులు సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ గౌరవాధ్యక్షులు ఎస్ఎల్ కాంతారావు,తదితరులు పాల్గొన్నారు.

# నేడే శివ సాయి మెస్ ప్రారంభోత్సవం.

## నెయ్యి తోటి ఇంటి భోజనం తినండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

**శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 02:**




మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కనగల ఇండియన్ బ్యాంక్ పక్కన శివ సాయి మెస్ ప్రారంభోత్సవం భోజన ప్రియులకు రుచికరమైన భోజనం లభించును. శివంపేట మండల పరిసర ప్రాంతాల వారికి శుభవార్త. చికెన్ మరియు మటన్ వేడివేడిగా ఆర్డర్లపై వండియబడును, రుచికరమైన వెజ్ కర్రీలు, చెట్నీలు లభించును. వంటల్లో వాడబడే మసాలాలు ఇంట్లో తయారు చేసినవి మాత్రమే వాడబడును. బయటి మసాలాలు వాడబడవు. హొటల్ ప్రోప్రేటర్ వంజరి కొండల్ సంప్రదించవలసిన సెల్ నెంబర్: 9959377193

# పల్లా కిరణ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం





ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మంపేదల పక్షపాతి, పీడిత ప్రజల నాయకులు స్వర్గీయ కీ.శే పల్లా జాన్ రాములు 86 వ జయంతి సందర్భంగా వారి కుమారుడు పల్లా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పెద్దలకు, మహిళలకు, చిన్నారులకు ఉచిత పరీక్షలు మరియు మందులు ఉచితంగా పంపిణి చేశారు. ప్రతి సంవత్సరం పల్లా కిరణ్ కుమార్ వారి తండ్రి జ్ఞాపకార్థం అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కరోనా సమయంలోనూ మరియు వరదల సమయంలోనూ ప్రజలకు అండగా నిలిచి వారికి నిత్యావసర సరుకులు, త్రాగునీరు, మందులు మరియు బట్టలు పంపిణీ చేసినారు. ప్రత్యేకంగా క్యాన్సర్ మరియు తలసేమియా రోగులకు ఉచిత క్యాంపులు, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఉన్నత చదువులు చదువుకోవాలనుకునే పేద పిల్లలు ఫీజు కట్టలేని స్థితిలో ఉండగా పల్లా కిరణ్ కుమార్ వారికి ఆర్థిక సహాయం చేసి వారికి అండగా నిలబడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గులగట్టు ఎల్లయ్య(రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్) సుఖభోగి కోటేశ్వర రావు(రిటైర్డ్ లెక్చలర్) చిలకబత్తిని కనకయ్య సి. హెచ్ రాజశేఖర్ రవి కిషోర్ తిరుమలరావు పల్లా పవన్ దార శ్రావణ్ పల్లా స్పందన అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎన్డీపీ నాలా స్లాబ్ కొరకు 40 లక్షలు మంజూరు చేయించిన హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుకనిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ కౌసల్య కాలనీ ఎస్ఎన్డీపీ నాలా స్లాబ్ కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా 40 లక్షల మంజూరు అయిన సందర్భంగా శనివారం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి పనులను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం కౌసల్య కాలనీ సభ్యులు నియోజకవర్గ ఇంచార్జి హన్మంతరెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, సత్యనారాయణ,అంజి బాబు,వేణు గోపాల్ రెడ్డి, గంగా,మోహన్ రావు, తదితరులు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.



# ఎంబీబీఎస్ సీట్ సాధించిన

## పూసలపాటి వరుణ్ నీ సన్మానించిన కొత్త కళ్యాణ్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/నవంబర్ 02:-



చిన్నంబావి మండలం వెల్టూరు గ్రామంలో కురుమూర్తి - లక్ష్మి గార్ల తనయుడు పుసలపాటి వరుణ్ సీట్ సాధించాడు. ఈ సందర్భంగా వారి గ్రామంలో ఎంబీబీఎస్ సీటు సాధించిన పులసపాటి వరుణ్ ను శాలువాతో సన్మానించిన కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్, సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిన్నం బావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, వెల్టూరు మాజీ సర్పంచ్ పల్లె మద్దిలేటి,ఆకుల వెంకటేష్, భోగ్యం రమేష్, నరసింహ, కురుమయ్య, తిరుమలేష్, సంజీవ, ప్రకాష్ యాదవ్,రమేష్,మాల శివుడు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి

వలిగొండ నవంబర్ 2 ప్రజా గొంతుక ప్రతినిధి దీపావళి పండుగ రోజు వలిగొండ మూసిలోకి చేపల వేటకు వెళ్లి గల్లంతయి మృతి చెందిన కిరణ్ జీవన్.ఇద్దరు చిన్నారుల కుటుంబాలను. శనివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి మృతుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులు హెచ్ఐవి /ఎయిడ్స్ పైన అవగాహన పెంచుకోవాలి” అదనపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

ప్రజాగొంతుక. ప్రతినిధి. కామారెడ్డి. నవంబర్. 02.24.“జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖలోని ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో యూత్ ఫెస్ట్ లో భాగంగా పాఠశాల విద్యార్థులకు, మరియు కళాశాల విద్యార్థులకు %ఎ×ఎ/దీ%, రక్తదానం పైన జిల్లా స్థాయి రెడ్ రన్, క్విజ్ పోటీలు డ్రామా మరియు రీల్స్” పోటీలను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతివిభాగం నుండి మొదటి ప్రైజ్ (1000 రూపాయలు క్యాష్ ప్రైజ్, ద్వితీయ స్థానం (750 రూపాయలు క్యాష్ ప్రైజ్, అలాగే తృతీయ స్థానం (500క్యాష్ ప్రైజ్ లు ను ఈ రోజు అదనపు జిల్లా కలెక్టర్ %వాదీ% గౌరవనీయులు శ్రీనివాస్ రెడ్డి గారి చేతుల మీద విద్యార్థులకు ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి %ణతీ% రాధిక గారు %ఞావీ% సుధాకర్ ,%ణావూా% మహేష్ అలాగే సౌత్ క్యాంపస్ ప్రొఫెసర్ అంజయ్య గారు,విద్యార్థులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ,%వా=ఖ% డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు టీచర్లు లెక్చరర్స్ పాల్గొన్నారు.



# కీ.శే పాశం నర్సయ్యకు నివాళులర్పించి కాంగ్రెస్ పార్టీ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ నవంబర్ 02హుజూర్ నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్ లో శనివారం మాజీ ఎంపీటీసీ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కీ.శే పాశం నరసయ్య సంస్మరణ సభకు హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరై పాశం నరసయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి నరసయ్య చేసిన సేవలను కొనియాడారు. పాశం నరసయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నియోజకవర్గ ప్రెసిడెంట్ షేక్ సైదా, కాంగ్రెస్ పార్టీ మాజీ డిసిసి అధ్యక్షులు మన్సూర్ అలీ , గౌడ సొసైటీ ప్రెసిడెంట్ వల్లపుదాసు కృష్ణ గౌడ్,ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముషం సత్యనారాయణ, బంటు సైదులు,పోతనబోయిన రామ్మూర్తి, మాజీ గ్రంథాలయం చైర్మన్ బెంజిమెన్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాలలో తూకం పక్కగా వేయాలి.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. నవంబర్. 02.24.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం పక్కాగా వేయాలని, ధాన్యంలో చెత్త లేకుండా ప్యాడీ క్లీన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున రామారెడ్డి మండలం పోసాని పేట్ గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం ను శుభ్ర పరచాలని(ప్యాడీ క్లీన్) మానిటరింగ్ అధికారిని ఆదేశించారు. అలాగే 40 కిలోల 600 గ్రాముల ధాన్యం బస్తాలో నింపి పక్కాగా తూకం వేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. వర్షాల వలన ధాన్యం తడిసి పోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రాం మోహన్, మానిటరింగ్ అధికారి యు. సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# టీ జి పి ఏ ఖమ్మం జిల్లా కోశాధికారిగా దర్శి కిరణ్ నియామకం



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోషియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ విస్తృత స్థాయి సమావేశం లో ఖమ్మం జిల్లా కోశాధికారిగా మధిర మండలం వంగవీడు గ్రామానికి చెందిన దర్శి కిరణ్ ను టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట లోకేష్ జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు లు ఏకగ్రీవం గా ఎన్నిక చేసి నియామక పత్రాన్ని అందించారు ఈ శుభ సందర్భంగా టి జి పి ఏ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్టపింజర చిట్టిబాబు మరియు మిత్రులు పగిడిపల్లి రవి శరత్ లక్ష్మణ్ లు కలిసి షాలువాతో సత్కరించి అభినందనలు శుభాకాంక్షలు తెలియ చేస్తూ నీ ప్రతిభను గుర్తించి జిల్లా కమిటీలో కీలక భూమికను పోషించే పదవిని పొందిన మీరు జిల్లాలో వున్న ఎస్ సి ఎస్ టి బి సి మైనారిటీ మరియు జనరల్ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల సమస్యల పట్ల చుట్టుకుగా స్పందిస్తూ మున్ముందు మరెన్నో కీలక పదవులు అలంకరించాలని మనస్పూర్తిగా కోరుకుంటూ మారోసారి అభినందనలు శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ నాపైన నమ్మకంతో ఈ గౌరవ ప్రథమైన భాద్యతను అప్పగించినందుకు రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట లోకేష్ కి వరకాల విజయకుమారి కి జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాస రావు కి ఉపాధ్యక్షులు ముత్యాల రాజు కి జాయింట్ సెక్రటరీ చప్పిడి అనూష వెంకట్ కి మరియు సహకారించిన జిల్లా మరియు మండల కమిటీల మిత్రులందరికి ధన్యవాదాలు తెలియచేశారు.

# మోర్చా మండల అధ్యక్షుడు కత్తి జానికి సన్మానం



ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/నవంబర్ 02:-చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామంలో బి జె పి పార్టీ మండల అధ్యక్షుడు జెగ్గారి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కొప్పునూరు గ్రామంలోని మొట్టమొదటిగా క్రియాశీలక సభ్యునిగా ఎన్నికైన ఎస్సీ మోర్చా ను మండలాధ్యక్షుడు కత్తి జానీ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు కొల్లాపూర్ ఇంచార్జ్ ఏల్లేని సుధాకర్ రావు ఆదేశం మేరకు బిజెపి రాష్ట్ర నాయకులు ధార సింగ్ సన్మానించడం జరిగింది. అదేవిధంగా చిన్నంబావి మండలంలోని 100 సభ్యత్వాలు పూర్తిచేసుకుని క్రియాశీలక సభ్యునిగా ఎన్నికైన ప్రతి బిజెపి పార్టీ కార్యకర్తను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ చిన్నంబావి మండల ఇన్చార్జి మల్లికార్జున,మండల నాయకులు గోపి నాయుడు,యూత్ నాయకుడు శశిధర్, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, ఎంపీ అరుణమ్మను దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మని, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డిని, మెదక్ ఎంపీ రఘునందన్ రావుని, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డిని, ఈటెల రాజేందర్ గారిని వారి స్వగృహాలలో కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారితో పాటు బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, లష్కర్ నాయక్, పసుల నర్సింహా యాదవ్, బల్వంత్ రెడ్డి, బోయ అశోక్, గడ్డమీది రాజు, అత్తపూర్ మహేందర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, మల్ రెడ్డి మహేందర్ రెడ్డి, మిద్దె గణేష్, అనేమోని కృష్ణ, కుమ్మరి మహేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## కుల గణనకు అందరు సహకరించాలి: జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబు

కుల గణనతోనే సామాజిక అసమానతలు తొలగింపు సాధ్యం: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




రంగారెడ్డి జిల్లా డిసిసి ఆధ్వర్యంలో శంషాబాద్ లో నిర్వహించిన కుల గణన సన్నాహక సమావేశంలో, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మరియు ఇతర వెనకబడిన వర్గాల అభివృద్ధి కోసం సామాజిక, ఆర్థిక, విద్య, మరియు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించేందుకు ఈ సర్వే చేయనున్నట్లు జిల్లా ఇంఛార్జ్ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సర్వే ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని అన్నారు. కుల గణన అమలు విషయంలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా అమలు చేస్తుందని, ఈ కుల గణనతో వెనకబడిన తరగతుల పరిస్థితుల్లో మార్పు రావాలని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, గతంలో ఎన్నో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు మారినప్పటికీ వెనకబడిన వర్గాల స్థితిగతులు మారలేదని, రాహుల్ గాంధీ జోడో యాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని, దేశంలో సమూల మార్పు కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో కుల గణన నిర్వహించడంపై కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు ఆయన గుర్తుచేశారు. ఈ సమావేశంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, జిల్లా డిసిసి అధ్యక్షుడు, ఎఫ్యూడిఐడిసి చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితా రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా మరియు మండల స్థాయి నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## సదర్ పండుగకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్కు ఆహ్వానం

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో





రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో జరుగుతున్న సదర్ ఉత్సవాలను విజయవంతం చేయాలని యాదవ్ సదర్ ఉత్సవాల కమిటీ ఆకాంక్షించింది. ఈ సందర్భంగా, సదర్ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మరియు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ లను కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డంగు శ్రీనివాస్ యాదవ్, నడికుడా యాదగిరి యాదవ్, ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ, సదర్ పండుగ యాదవుల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే భక్తి శ్రద్ధలతో జరుపుకునే ప్రత్యేక పండుగ అని వివరించారు. ప్రతి సంవత్సరం దీపావళి పండుగ అనంతరం జరిగే ఈ ఉత్సవాలలో షాద్ నగర్ నియోజకవర్గంలోని యాదవులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

## ధర్మ రక్షా ఫౌండేషన్ కోర్ కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి నల్లగొండ జిల్లా నవంబర్:02



ధర్మ రక్షా ఫౌండేషన్ కోర్ కమిటీ సమావేశం నాగార్జునసాగర్ పట్టణం హిల్ కాలనీ లోని విజయ్ విహార్ లో జరిగింది. ఈ సందర్భంగా మెయిన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఫౌండేషన్ గౌరవ సలహాదారు గా కొమ్ము రాందాస్, ఉపాధ్యక్షులు గా మేదరి సైదులు, చింతకాయల అంజి, నర్సింగ్ స్వాతి మరియూ ప్రధాన కార్యదర్శిలుగా పాల్తి శంకర్, నేనావత్ శంకర్, కార్యదర్శిలుగా గోలి మోహన్, బండారు విజయ్, లాలూ గౌడ్ మరియూ ట్రెజరర్ గా అయితరాజు నాగారాజు మరియూ ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు అనుముల నవీన్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫౌండేషన్ ద్వారా జరిగే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని, తద్వారా సేవా కార్యక్రమాలు విరివిగా చేస్తూ పేద కుటుంబాలకు చేయూతనందించాలని కోరారు. నందికొండ మున్సిపాలిటీ కమిటీ ఎన్నికనందికొండ మున్సిపాలిటీ ధర్మ రక్షా ఫౌండేషన్ కమిటీని ఫౌండేషన్ గౌరవ సలహాదారు కొమ్ము రాందాస్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. పట్టణ అధ్యక్షులు గా గణేష్ తంగరాజు, ప్రధాన కార్యదర్శి గా ప్రేమా రెడ్డి, ఉపాధ్యక్షులు గా మంజుల జనార్ధన్ మరియూ ఇతర సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) షాద్ నగర్ నూతన నగర అధ్యక్షులుగా మధుసూదన్, నగర కార్యదర్శిగా నవీన్ నాయక్

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో




ఏబీవీపీ షాద్ నగర్ శాఖ నూతన అధ్యక్షుడు మరియు కార్యదర్శిగా మధుసూదన్, నవీన్ నాయక్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్య ప్రకాష్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏబీవీపీ ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా విద్యార్థులకు ఎటువంటి ఆపద వచ్చినా ముందుంటూ విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడాలని మరియు విద్యతో పాటు దేశ అభివృద్ధిలో కూడ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీలో 5 మంది విద్యార్థులతో ప్రారంభమై, ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద విద్యార్థి సంస్థగా స్థిరపడింది. ఏబీవీపీ కార్యకర్తలు ఎటువంటి స్వార్థం లేకుండా సేవ చేయాలని, విద్యారంగంలో మరియు సమాజంలో జరిగే అన్యాయాలపై అలుపెరుగని పోరాటం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 2024-2025 సంవత్సరానికి షాద్ నగర్ శాఖ నూతన నగర అధ్యక్షుడిగా మధుసూదన్, నగర కార్యదర్శిగా నవీన్ నాయక్, నగర ఉపాధ్యక్షులుగా సాయి కుమార్, అక్షయ్, జగదీశ్, దీపక్, సంయుక్త కార్యదర్శులుగా విజయ్, సాయి కిరణ్, లోకేష్, నవీన్, ఎస్ఎఫ్డీ కన్వీనర్ రాజేందర్, హాస్టల్స్ కన్వీనర్ విష్ణు, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ మహేందర్, ఆర్కెఎం కన్వీనర్ పవణ్, ఖేల్ కన్వీనర్ జశ్వంత్, మీడియా కన్వీనర్ అనురాగ్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## కులగణనలో వనపర్తి నియోజకవర్గం రాష్ట్రం రోల్ మోడల్ అవ్వాలి

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి .......
వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక




సర్వేలో కార్యకర్తలు విధిగా పాల్గొనాలి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఈనెల 6వ తేదీ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తప్పకుండా పాల్గొనాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు శనివారం వనపర్తి పట్టణంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో నిర్వహించిన కుల గణన సర్వేపై అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు సర్వేలో వనపర్తినియోజకవర్గం రాష్ట్రానికే రోల్డ్ మోడల్ గా నిలవాలని ఆ విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు సర్వే చేపట్టే అధికారుల మమేకమై సర్వే చేయించాలని ఎమ్మెల్యే సూచించారు సర్వే చేపట్టే అధికారులతో గ్రామాల్లోని కార్యకర్తలు నాయకులు మమేకమవ్వాలని ప్రతి ఒక్కరి వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేసే విధంగా జాగ్రత్తపడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన పలు సమస్యలను లోతుగా అధ్యయనం చేసిన రాహుల్ గాంధీ కుల గణన చేపట్టాలని చేసిన ఆదేశాల మేరకే పోయిన నెల 30వ తేదీన గాంధీభవన్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో , కుల గణనపై సానుకూల సమగ్ర చర్చ జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు గతంలో కేవలం బీహార్ లోనే ఈ కుల గణన కార్యక్రమం జరిగిందని తదనంతరం నేడు తెలంగాణ రాష్ట్రంలోనే కుల గణన కార్యక్రమం చేపట్టామని ఎమ్మెల్యే వివరించారు ప్రతి కార్యకర్త విధిగా సర్వేలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సీనియర్ కార్యకర్తలు నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# విప్లవోద్యమంలో అమరుల త్యాగం స్ఫూర్తిదాయకం

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరులను స్మరిస్తూ అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఇల్లందు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ సెంటర్ వద్ద గల అమరుడు బోర్ర వీరస్వామి స్థూపం వద్ద మరియు సత్యనారాయణపురం లోని అమరుడు సాదినేని లక్ష్మయ్య స్తూపం వద్ద ఎర్రజెండా ఎగరవేసి విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. ఇల్లందు పట్టణ సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు బి ఎన్ కాంతారావు జెండాలు ఎగురవేయగా జిల్లా నాయకుడు బాణోత్ రాంసింగ్ మాట్లాడారు. మనిషిని వేరొక మనిషి దోచుకునే దోపిడి వ్యవస్థ మారాలని, అంతరాలు లేని వ్యవస్థ ఏర్పడాలని, సమ సమాజం రావాలని కోరుతూ తమ ప్రాణాలను ఎందరో వీరులు తుణప్రాయంగా అర్పించారు. భారత ప్రజల విముక్తి మార్గమైన విప్లవోద్యమన్ని అణిచివేసేందుకు దోపిడి వర్గాలు కుట్రలు పన్నుతు విప్లవకారులను బూటకపు ఎదురు కాల్పుల పేరుతో హత్య చేసారు. చేస్తున్నారు. రాజ్యహింసే కాకుండా విప్లవకారుల ముసుగు కప్పుకున్న మాఫియాల చేతిలో కొందరు అమరులవ్వగా,అనారోగ్యంతో కొందరు అమరులయ్యరు.వారందరికీ విప్లవ జోహార్లు అర్పించారు. ప్రజాస్వామ్య ముసుగులో పార్లమెంటరీ వ్యవస్థ రూపేనా పెట్టుబడిదారులు, భూస్వాములు ఈ దేశ పాలకవర్గాలను నడిపిస్తున్నారు. వారి ఏజెంట్లుగా మారిన పాలకవర్గాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి విప్లవోద్యమన్ని నిర్మూలించడమే తమలక్ష్యంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా కార్మికులను బానిసలుగా మారుస్తూ కార్మిక చట్టాల సవరణ చేస్తూ అటు ఆదివాసి,గిరిజన,దేశ రైతాంగ, కార్మికులకు తీరని ద్రోహం చేస్తున్నాడు.

## మెదక్ జిల్లా ఆటో డ్రైవర్ యూనియన్ జెఎసిఎన్నిక.

ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000కోట్లు బడ్జెట్ కేటాయించాలి.
చనిపోయిన ఆటోడ్రైవర్ కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం తో పాటు 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియాఇవ్వాలి.
ప్రజాగొంతుక న్యూస్ (పాపన్నపేట):



మండల కేంద్రమైన పాపన్నపేటలో మెదక్ జిల్లా ఆటో డ్రైవర్స్యూనియన్ జేఏసీ,రాష్ట్ర అధ్యక్షులు మంద రవి కుమార్ ఆధ్వర్యంలో పాపన్నపేటలో, మెదక్ జిల్లా ఇంచార్జ్ బుడగల సాయిలు జిల్లా కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది, మెదక్ జిల్లా ఆటో డ్రైవర్ అసోసియేషన్ జేఏసీ ఆటో యూనియన్ %జీూజ% అధ్యక్షులు గా ఎండి జఫిరుద్దీన్ ను ఎన్నుకోవడం జరిగింది, ఉపాధ్యక్షునిగా, రాజేందర్ ను ఎన్నుకోవడం జరిగింది, ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు మంద రవికుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఫ్రీ బస్ పథకంతో ఎంతోమంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఆత్మహత్యలు చేసుకున్న ఆటోడ్రైవర్ కుటుంబాలకు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల అధ్యక్షుడు ఎండి బిలాల్ ప్రధాన కార్యదర్శిరాకేష్, పాపన్నపేట మండల ఉపాధ్యక్షులుయాదగిరి,వడ్ల దుర్గేష్ కోశాధికారి మల్యాద్రి అధికార ఈరోల ప్రతినిధి దాసు కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్ దాసు నవీన్ సాయిలు, కిరణ్ కుమార్ ఎల్లం షరీఫ్ తదితరులు పాల్గొన్నారు, రాజా గౌడ్, బాబర్ భాయ్, అజయ్ కుమార్, తదితరులు పాలనగొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

మధిర మండల పరిధిలోని సైదల్లిపురం గ్రామస్తులు నెల్లూరి నరసింహా రావు మనవరాలు ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం గాదెవారిగూడెం గ్రామ వాస్తవ్యులు నంద్యాల సైదులు జ్యోతి దంపతుల కుమార్తె నంద్యాల ద్రోణి ఓనీల ఫంక్షన కు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మధిర ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ బిసి సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య, అంబారుపేట డివిజన్ అధ్యక్షులు నాగనబోయిన రామారావు తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించినారు.

# తమ్మడి పద్మారావు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియామకం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తమ్మడి పద్మారావు క్రియాశీల పాత్ర పోషించారు. మొత్తము ఉద్యమ ప్రస్థానమంతటిలోనూ తెలంగాణ సాధన గేయంగా సాగినారు.గత పది ఏళ్ల కాలంలో గత పాలకులు ఉద్యమకారులను కళాకారులను అందరిని గాలికి వదిలేసిన పరిస్థితి తెలంగాణలో నెలకొన్నది. ఆరు సంవత్సరాల క్రితం ఉద్యమకారుల, ఉద్యమ కళాకారుల జీవితాల గురించి ఆలోచించి, డాక్టర్ చీమ శ్రీనివాస్ కొద్ది మందితో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం, ఉద్యమకారుల సంక్షేమమే ధ్యేయంగా ప్రారంభించారు. అనేక అవాంతరాల మధ్యన ఉద్యమకారులను ఏకతాటిపైకి తెచ్చే కృషి చేస్తూ రాష్ట్రవ్యాప్త సంస్థగా, ప్రశ్నించే గొంతుకగా తెలంగాణలో నిలిచింది. ఈ సందర్భంగా నా మీద నమ్మకం ఉంచి తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు మరొకసారి డాక్టర్ చీమ శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలియజేశారు.సరిగ్గా ఇక్కడే ఉద్యమకారుల కోర్కెలను ప్రభుత్వం గుర్తించాలి, అమలు చేసే చర్యలు తీసుకోవాలి.ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించి, ఉద్యమకారుల బాగోగులను చూసిన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి నిలవాలని ఉద్యమకారుల ఫోరం భావిస్తుంది.ఉద్యమకారులను గుర్తించడానికి కమిటీ వేసి గుర్తించి తెలంగాణ వ్యాప్తంగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని,ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని.ఉద్యమ కళాకారులకు సాంస్కృతిక సారధిలో వెయ్యి ఉద్యోగాలు కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్లలో 10 శాతం ఇండ్లు ఉద్యమ కళాకారులకు కేటాయించాలని, అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని,సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమ కళాకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, వృద్ధ కళాకారులకు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రభుత్వానికి విజ్ఞాపన చేస్తున్నది. ఈ విన్నపాల పైన ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతున్నది. గత ఉద్యమాన్ని మననం చేసుకుంటూ, క్రింది విధంగా సాగిన ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించినారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులది క్రియాశీల పాత్ర. ప్రజలంతా ఏకకంఠంతో తెలంగాణ కోసం నినదించిన కాలం ఎంతో గొప్పది. నీళ్లు నిధులు, నియామకాలు ప్రధాన ఎజెండాగా సాగిన తొలిదశ ఉద్యమం మలిదశలో కీలకమైన సకల జనులు కథనరంగంలో దూకడమే విజయదశకు చేరుకున్నది.మలిదశ తెలంగాణ ఉద్యమంలో మూడు దొంతరలు తెలంగాణ రాష్ట్ర సాధనకు కీలక పాత్రను పోషించాయి. 1990ల లోనే తెలంగాణ విద్యావంతుల వేదిక, తెలంగాణ జనసభ, తెలంగాణ మహాసభలు హైదరాబాద్, వరంగల్, భువనగిరి, సూర్యాపేటలు కేంద్రంగా అనేక సభలు సమావేశాలు నిర్వహించి తెలంగాణ సాధనకు ఒక భూమికను అందించాయి. వీటన్నింటిలోనూ తమ్ముడి పద్మారావు ముందుండి ఉద్యమంలో నడిచినారు.తమ్ముడి పద్మారావు నియామకం పట్ల యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఉద్యమ నాయకులుకళ్ళెం లక్ష్మారెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవాధ్యక్షులు. అధ్యక్షులుగంధమల్ల బాలయ్య, మంటి రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగు అంజయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు,శీలం స్వామి రాష్ట్ర కో కన్వీనర్,గంధమల్ల మల్లమ్మ ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళా అధ్యక్షులుమల్లం వెంకటేశం, మారగోని శ్రీనివాస్, పుష్పమ్మ, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## స్మశాన వాటిక శుభ్రం చేయించిన "కార్పొరేటర్"



జేసీబి తో ముండ్ల పొదలు పిచ్చి మొక్కలు క్లీన్ చేయించిన కార్పొరేటర్ పోశాల పద్మ - స్వామి గౌడ్
వరంగల్, నవంబర్ 02 (ప్రజా గొంతుక):

గ్రేటర్ వరంగల్ నగరంలోని 41వ డివిజన్ స్మశాన వాటికలో విస్తృతంగా ముండ్ల పొదలు పిచ్చి మొక్కలు భారీగా పెరగడంతో కాంగ్రెస్ పార్టీ 41వ డివిజన్ అధ్యక్షుడు మంద సన్నీ బాబు శనివారం స్థానిక కార్పొరేటర్ పోశాల పద్మ - స్వామి గౌడ్ కు తెలుపగా తక్షణమే స్పందించిన కార్పొరేటర్ "జేసీబి" ట్రాక్టర్ పంపించగా స్మశాన వాటికలో ఏపుగా పెరిగిన ముళ్ళ పొదలు పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా 41వ డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంద గిరి, కలకోట్ల యాకోబు, రాసమల్ల బాబురావు, రేణుకుంట్ల నరేష్, మున్సిపల్ జమాన్ రేణుకుంట్ల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

# సోషలిస్ట్ సమాజాన్ని సాధించడమే అమర వీరులకు అర్పించే నిజమైన నివాళి

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సి వై పుల్లయ్య పిలుపు.పెట్టుబడి దారీ దోపిడీ సమాజాన్ని ఓడించి, కార్మిక కర్షక కష్ట జీవుల స్త్రీలకు సమాన హక్కులను సాధించడమే అమర వీరులకు అర్పించే నిజమైన నివాళి యనీ సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి వై పుల్లయ్య అన్నారు. గొల్లపూడి లో గురువారం అమర వీరుల సభను పార్టీ వైరా మండల నాయకులు పి ఓ డబ్ల్యూ డివిజన్ నాయకులు వరికూటి మరియమ్మ అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా సి వై పుల్లయ్య హాజరై మాట్లాడుతూ ప్రజలపై జరుగుతున్న పెట్టుబడిదారీ దోపిడీని భూస్వాముల పెత్తం దారుల అణచివేతను ఓడించాలని ఆయన కోరారు. దేశంలో జరుగుతున్న దోపిడీ విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులను వేల మందిని హతమార్చారాన్ని నేడు కూడా పెట్టుబడుదారే భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా పోరాడుతున్న విప్లవకారులను కాల్చి చంపుతున్నారని దీని మీద ఎటువంటి న్యాయ విచారణ లేకుండా చేస్తున్నారని కోర్టులని పాలకులు తమకనుకూలంగా ఉపయోగించుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నేడు దేశంలో అదానీ అంబానీల దోపిడీ పెరిగి పోతుందని, దీనికి పాలకుల వత్తాసు ఉన్నదని ఆయన అన్నారు. నేడు రైతాంగానికి పండించిన పంటలకు గిట్టుబాటు ధర పాలకులు ఇవ్వటం లేదని రైతును నిండా ముంచుతున్నారని ఇది తప్పుడు పద్ధతిని ఆయన విమర్శించారు. గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని కనీసం రైతు బీమా గాని కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వటంలేదని ఆయన అన్నారు.పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి కె అర్జున్ రావు మాట్లాడుతూ,దేశంలో పాలకులు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వలన నిరుద్యోగము పెరిగిపోయిందని,దేశంలో ప్రవేటీకరణ, సరలీకరణ గ్లోబలైజేషన్ విధానాలతోటి దేశాన్ని సామ్రాజ్యవాదులకు పెట్టుబడిదారీ వర్గాలకు తాకట్టు పెట్టారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ లేదని పేద ప్రజలకు జీవించే హక్కులు లేకుండా చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విప్లవోద్యమంలో తరిమల నాగిరెడ్డి దేవులపల్లి వెంకటేశ్వరరావు చంద్ర పుల్లారెడ్డి,రాయల సుభాష్ చంద్రబోస్ డివి కృష్ణ కొల్ల వెంకయ్య,మాదాల నారాయణ స్వామి,కానూరి వెంకటేశ్వరరావు,అరునోదయ రామారావు,పంచాది నిర్మల జంపాల ప్రసాద్ జార్జి రెడ్డి,పైలా వాసుదేవరావు, విక్రమ్ బత్తుల వెంకటేశ్వరరావు నీలం రామచంద్రయ్య, పోట్ల రామనరసయ్య భోగా శ్రీరాములు గద్దం వెంకటరామయ్య ధర్మన్న,బాటన్న ఎల్లన్న రాయలచంద్ర శేఖర్,సుశేన చింతా లక్ష్మి వల్లూరు వెంకయ్య, పొట్లపల్లి శ్రీశైలం సుశేన చింతా లక్ష్మి ల ఆశయ సాధన కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వర్ధంతి సభలో తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సభలో అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారు భద్రయ్య యోహాను పద్మ సాయమ్మ సువార్త రావేలు,బండారు రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే కోసం అధికారులను నియమించుకోవాలి. జిల్లా కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.




ప్రజాగొంతుక. ప్రతినిధి. కామారెడ్డి. నవంబర్. 02.24.

ఇంటింటి సర్వే కోసం అవసరమైన ఎన్యుమరేటర్ లను నియమించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 6 నుండి ప్రారంభం కానున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే లో భాగంగా అవసరమైన ఎన్యుమరేటర్ లుగా ప్రైమరీ పాఠశాలల ఉపాధ్యాయులను నియమించుకోవచ్చని తెలిపారు. ఎన్యుమరేటర్ లకు అపాయింట్మెంట్ ఉత్తర్వులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని సూచించారు. ఎన్యుమరేటర్ లకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రొజెక్టర్ ఏర్పాటుచేసి నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఓ రాజారాం, జడ్పీ సిఈఓ చందర్, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపీఒ లు, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి.

ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి.రైస్ మిల్లుల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు. ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి):





జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు,శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు సూచించారుఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు,రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ వీసీ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ ఎం నాగేష్,, సివిల్ సప్లై, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

# చిన్న తరహా పారిశ్రామ లో ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక




నిరుద్యోగా యువత పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి చిన్న తరహా పారిశ్రామ లో ఉపాధి అవకాశాలు వనపర్తి జిల్లా స్థానిక శాసన సభ్యులు తూడిమేఘారెడ్డి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పన శిక్షణ అవగాహన ఏర్పాటు చేస్తుందని శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి పేరుకున్నారు శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఆర్ జి గార్డెన్ లో ఏర్పాటు చేసిన చిన్న తరహా పారిశ్రామిక ఉపాధి అవకాశాలపై ప్రసంగిస్తున్నా తూడిమేఘారెడ్డి. ఉన్నంతవిద్య సాంకేతికలో ఉన్నంత ప్రావీణ్యం ఉండి సరైన ప్రోత్సాహం లేక వెనకబడిన పోయే నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు పారిశ్రామిక వేతలు సంబంధిత బ్యాంకర్లు అనుకూలంగా ఉన్నారని అని వారు కలిపించే ఈ అవకాశాన్ని యువకులు అందరూ సదునియోగం చేసుకోవాలని వనపర్తి శాసన సభ్యులు తూడిమేఘా రెడ్డి అన్నారు. వనపర్తి నియోజకవర్గం నుంచి ఈ కార్యక్రమానికి హాజన యువ యువకులు గ్రామాలలోని అందరికీ అవగాహన కలిపించాలని అవసరమైతే మరో వారం రోజుల్లో నిర్వహించుకుందామని శాసన సభ్యులు తూడి మేఘా పేరుకున్నారు. చిత్రంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా డిసిసి బి అధ్యక్షులు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి. వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్. వనపర్తి జిల్లా మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ యాదవ్. వనపర్తి జిల్లా మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్. నాగవరం సింగల్ విండో మాజీ డైరెక్టర్ బత్తినిమధుసూదన రెడ్డి. పారిశ్రామిక వేతలు

# అన్నదాతలకు అధైర్యం వద్దు ప్రతి వడ్ల గింజ కొంటాం

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక





సన్న రకాలకు క్వింటాలకు 500 అదనంగా చెల్లింపు వనపర్తి జిల్లాలో 241 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సర్వం సిద్ధం వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిఅన్నదాతలు పండించిన వరి ధాన్యాన్ని చివరి ప్రతి గింజ కొంటామని, సన్నాలు పండించిన ప్రతి రైతుకు 500 రూపాయలను అదనంగా చెల్లిస్తామని అన్నదాతలు ఎవరు అధైర్య పడకూడదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు శనివారం వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మెప్మా, సహకార సంఘం, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 3 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...వనపర్తి జిల్లాలో మొత్తం 241 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అందులో మహిళా సంఘాల ద్వారా ఒక 151,సహకార సంఘాల ద్వారా117, మెప్మా ద్వారా 2 కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు పదవులు పోయిన బి ఆర్ ఎస్ నాయకులు అన్నదాతల పై మొసలి కన్నీరు కారుస్తూ...కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారాలు చేస్తున్నారని అలాంటి దుష్ప్రచారాలను ఎవరు కూడా నమ్మకూడదని ఎమ్మెల్యే సూచించారు ప్రతి గ్రామంలో అవసరం ఉన్న మేరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని స్థానిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే మరికొన్ని సెంటర్లను కూడా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తీసుకువచ్చే అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా అధికారులు ఏర్పాటు చేయాలని.., గన్ని బ్యాగులు, ప్లాస్టిక్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్నదాతలకు ఇబ్బందులు లేకుండా కొనుగోల్లు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించిన రైతుల పూర్తి సమాచారాన్ని నమోదు చేసుకోవాలని డబ్బులు చెల్లింపుల్లోనూ ఎటువంటి జాతీయం లేకుండా ఎప్పటికప్పుడు వివరాలను ఆన్లైన్లో పొందుపరుస్తూ ఉండాలని ఆయన పేర్కొన్నారు ఈకార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, మెప్మా అధికారులు, సహకార సంఘాల సిబ్బంది మహిళా సంఘాల అధికారులు అన్నదాతలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మన ఊరు – మన బాధ్యత కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన బీపీ నాయక్

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



అందరం కలిస్తే సరిపోదా శనివారం అంటూ గ్రామ పరిశుభ్రతకు శనివారంలో కొంత భాగాన్ని కేటాయించాలని కోరారు. గ్రామాలకు పూర్వ వైభవం తీసుకురావడమే ధ్యేయం.బోనకల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ గ్రామాలకు పూర్వ వైభవం తీసుకురావాలనే దృఢ సంకల్పంతో మన ఊరు మన బాధ్యత అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఒక బృహత్కర కార్యక్రమమని ప్రతి శనివారం మన గ్రామాన్ని మనం పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరు నడుంబిగించాలని ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చిన మేరకు స్థానిక యువకులు, మహిళలు గ్రామ పెద్దలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి మన ఊరు మన బాధ్యత ఆరంభ కార్యక్రమంలో పాల్గొన్నారని, ఇది చాలా ఆనందకర విషయమని అన్నారు. ఇందులో పాల్గొన్నవారు ఒక్కొక్కరు మరో ముగ్గురికి ఈ కార్యక్రమం గురించి తెలియజేసి భాగస్వాములు అయ్యేలా ఛాలెంజ్ చేస్తారని, అవతలివాళ్లు ఆ ఛాలెంజ్ని స్వీకరించి మన ఊరు మన బాధ్యత కార్యక్రమంలో పాలుపంచుకుంటారని తెలియజేశారు. సేవాలాల్ జండా గద్దె నుండి ప్రారంభమైన ఈ కార్యక్రమం పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు జోడిస్తూ బోనకల్ సెంటర్ వరకు కొనసాగి పేరుకుపోయిన చెత్తను, ముళ్ళ కంపలను, దీపావళి పండుగ తర్వాత ఏర్పడిన చెత్తాచెదారాన్ని పరిశుభ్రం చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం మరింత పకడ్బందీగా ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జై సేవాలాల్ యూత్ సభ్యులు, మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డు ఆఫీసర్లతో ఆత్మీయ సమావేశం.

హోంగార్డు ఆఫీసర్ల శాఖపరమైన సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు. హోంగార్డు ఆఫీసర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాం.పోలీస్ శాఖలో క్రమశిక్షణ, సమయపాలన చాల ముఖ్యం.జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. ప్రజా గొంతుకో న్యూస్ (మెదక్ ప్రతినిధి):






పోలీసు శాఖలో విధులు నిర్వహించే హోంగార్డు ఆఫీసర్ల సమస్యలు పరిష్కారించేందుకు కృషి చేస్తామని జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారు అన్నారు. ఈ శనివారంమెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారు హోంగార్డు ఆఫీసర్ల శాఖపరమైన సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా హోంగార్డు ఆఫీసర్లను ఉద్దేశించి జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. గారు మాట్లాడుతూ... హోంగార్డ్ సిబ్బందికి యూనిఫామ్ అలవెన్స్ త్వరలో అందజేశాల చూస్తమని తెలిపారు. రేన్ కోట్స్ హెల్త్ కార్డు, గురించి పై అధికారులకు ప్రపోజల్స్ పంపించడం జరిగింది త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయడం జరుగుతుందన్నారు,హోంగార్డు సిబ్బందికి విధి నిర్వహణలో కానీ వ్యక్తిగతంగా కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తెలపాలని సూచించారు, సమస్యల పరిష్కారానికి ముందుంటామన్నారు, యూనిఫాం సర్వీస్ డెలివరీలో అందరూ సమానమని అందరము ఒకే కుటుంబ సభ్యులకు సంబంధించిన వారిమని తెలిపారు, క్రమశిక్షణ తప్పిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, ప్రతి శనివారం పెరేడ్ నిర్వహించినప్పుడు మీ సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు వెంటనే తెలపాలని సూచించారు. హోంగార్డ్స్ ఆఫీసర్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్ లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహించారని, ఇక ముందు కూడా ఇదే అదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించే వారిని గుర్తించి రివార్డులు అవార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖలో కీలకమైన భాధ్యతలు నిర్వహిస్తున్న హోంగార్డు ఆఫీసర్ల సమస్యలను తన పరిధిలో చేయగల సమస్యలను వెంటనే పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా రావలసిన ఇతర సమస్యలపై ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కారిస్తామన్నారు,శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు, విధినిర్వహణలో పోలీసులకు సహాయకారిగా ఉండే హోంగార్డు ఆఫీసర్లకు వ్యక్తిగత క్రమశిక్షణ, సమయపాలన చాల ముఖ్యమని అన్నారు. హోంగార్డులు తన దృష్టికి తీసుకొచ్చిన హాస్పిటల్ ట్రీట్మెంట్ లో రాయితీ, కాలేజ్ ఫీజులలో రాయితీ అలాగే ఇంకా కొన్ని విషయాలలో రాయితీల కోసం సంబంధిత యాజమాన్యంతో మాట్లాడి పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు,పోలీస్ శాఖలోభాధ్యతయుతమైన విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఆఫీసర్లు తమ సమస్యల పరిష్కారానికి సరైన మార్గంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో నిబంధనలు అతిక్రమించి క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడవద్దని సూచించారు. హోంగార్డు విభాగం నియమ, నిబంధనలు ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా హోంగార్డు ఆఫీసర్లు జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.గారికి విన్నతుల పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన పోలీస్ కమిషనర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తమని అన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ శ్రీ. ఎస్. మహేందర్ గారు, సాయుధ ధల డిఎస్పీ. శ్రీ. రంగ నాయక్ గారు, ఆర్.ఐ శ్రీ.శైలేందర్ గారు, ఆర్ ఎస్.ఐ శ్రీ. నరేష్ గారు,హోం గార్డ్ ఇంచార్జ్ శ్రావణ్ గారు మెదక్ జిల్లా హోంగార్డు సంస్థ అధ్యక్షుడు కలకుంట్ల.శ్రీనివాస్ హోంగార్డులు బి.సత్యనారాయణ, లక్ష్మణ్, అర్షత్, దశరథ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు....

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెద్దపీట వేయనుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుంది సమగ్రమైన కులగణన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేయనుంది రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు ప్రజా గొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి):





బడుగు బలహీన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెద్దపీట వేయనుందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని ద్వారకా గార్డెన్స్ లో నిర్వహించిన సమగ్ర కులగణన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు, మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల రాజేశ్, బొజ్జ పవన్, సుప్రబాత్, గంగా నరేందర్, రాజిరెడ్డి, పేరూర్ శంకర్, శ్రీనివాస్ చౌదరి, పబ్బతి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, దాయర లింగం, ఆవారి శేఖర్, శమీ, బొద్దులు రుక్మిణి క్రిష్ణ, విజయలక్ష్మి, మందుగుల గంగాధర్, బోయని అరుణ, పరుశు రాం గౌడ్, తాహేర్, ఉమర్, మహేశ్ గౌడ్, వెంకట్ గౌడ్, రాంచందర్ గౌడ్, అశోక్, లక్కరు శ్రీనివాస్, శ్రీకాంత్, హపీజ్ మోల్సాబ్, దాయర రవి, గూడూరి అరవింద్ లతో పాటు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సమగ్ర కులగణనతో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతందని ఆయన అన్నారు, అనంతరం మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూస్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేయనుందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని ద్వారకా గార్డెన్స్ లో నిర్వహించిన కులగణన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బడుగు, బహీన వర్గాల అండగా ఉంటుందని, సోనియా గాంధీ, రాహూల్ గాంధీ బీసీ లకు ప్రాధాన్యత ఇస్తారని ఆయన అన్నారు. అదే విధంగా బీసీ లు కులాల వారీగా విడిపోవద్దని, అలా జరిగితే బీసీ ల ఎదుగుదల కుంటుపడే అవకాశం ఉంటుందని అన్నారు. బీసీ లు ఐక్యతతో ఉంటేనే బీసీ లకు అన్ని అవకాశాలు దక్కనున్నాయని ఆయన పేర్కోన్నారు. మెదక్ నియోజకవర్గంలో ఎన్నో గ్రామాల్లో సొంతగా బోర్లను వేయడం జరిగిందని ఆయన గుర్తుచేశారు. అధికారంలో లేకున్నా కూడా గ్రామాల్లో సర్పంచ్ లను, ఎంపీపీ లను, జడ్పిటీసీ లను గెలిపించుకున్నామని ఆయన పేర్కోన్నారు. రాష్ట్రాల విభజన జరిగింది కేవలం రాజకీయ లబ్ధికోసం మాత్రమే తప్ప అభివృద్ధి కోసం కాదు అని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఏ గ్రామంలో కూడా పూర్తి స్థాయిలో పథకాలను ఇవ్వలేదని ఆయన ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు ఆలోచన అందరికీ అందే విధంగా పద్ధతి ప్రకారం చేస్తున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు ఇప్పటి వరకు అందరికీ అందలేదని, రాహూల్ గాంధీ, సోనియా గాంధీ ప్రధాన మంత్రి అయ్యే అవకాశాలు ఉన్నా కాలేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో వున్నారని గుర్తుచేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి పెట్టిందని ఆయన ఎద్దేవ చేశారు. పార్టీ నీ బీసీ లు కాపాడండి అప్పుడు బీసీలకు కాంగ్రెస్ పార్టీ కాపాడుకుని అవకాశాలు ఇస్తుందని సూచించారు. బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టేంత వరకు ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన మండిపడ్డారు.

# బాలసదన్ లోని చిన్నారులతో దీపావళి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అంజనీమాత సేవాసమితి సభ్యులు అచ్చంపేట లోని బాల సదన్ లోని చిన్నారులతో కలిసి దీపావళి వేడుకలను ఘనంగా జరిపారు. అంజనీమాత సేవాసమితి కార్యనిర్వాహన అధ్యక్షులు మండికారి బాలాజీ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఆ చిన్నారుల మధ్యన జరిపారు. చిన్నారులు కాల్చే కాకర వత్తులు,వెన్నెల తీగలు,చిచ్చుబుడ్లు,భూ చక్రాలతో పిల్లలు ఆనందంగా సందడి చేశారు. ఈ కార్యక్రమంలో బాలసదన్ అధికారులు భాగ్యమ్మ,అంజనీమాత సేవాసమితి అధ్యక్షులు రాజపుత్ర సునీతాబాయి, చంద్రకళ,శకుంతల,మదనాగుల రమేష్, కేతేపల్లి శివ, ఎం.వైష్ణవి, గో రక్షా ప్రముఖ్ రంగినేని రవీందర్,ఓరుగంటి శంకర్ లింగం,పాత్రికేయులు శ్రీనివాసులు,బట్టి జగదీష్ గౌడ్,బీసం ఆంజనేయులు, బట్టి జనార్దన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన వెన్న ఈశ్వరప్ప




ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ నవంబర్ 2

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కమ్మరి కృష్ణయ్య వారం రోజుల క్రితం మరణించిన విషయాన్ని తెలుసుకొని ఆ కుటుంబానికి అండగా ఉంటానని అధైర్యపడవద్దని మన వెన్నచెడ్ గ్రామ వాస్తవ్యులు సేవా రత్న బిజెపి ఓ బి సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప ఆదేశాల మేరకు రెడ్డిపల్లి బిజెపి యువ నాయకుడు బోయిని కృష్ణయ్య. గ్రామ బిజెపి కార్యకర్తల ద్వారా కమ్మరి కృష్ణయ్య కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో. కమ్మరి నరసింహులు, ఆటో చెన్నప్ప, పిట్ల శ్రీను, బోడి శ్రీనివాస్, చాపలి అంజిలయ్య, గాజుల రమేష్, కొత్త జగన్, మాలే గణేష్, మరియు కుటుంబ సభ్యులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నర్మేట్ట పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఏసీపీ పార్థసారథి.



ప్రజా గొంతుక న్యూస్ నర్మేట్ట //స్థానిక నర్మేట

పోలీస్ స్టేషన్ ను ఏసీపీ పార్థసారథి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్షిక తనిఖీ లో భాగంగా స్టేషన్ లోనీ రికార్డులను స్టేషన్ పరిసర ప్రాంతాలను మరియు వెహికల్స్ ను తనిఖీ చేసి సిబ్బంది యొక్క కిట్లను పరిశీలించి, తగు సూచనలు ఇచ్చారు ఈ సందర్భంగా సిఐ అబ్బయ్య ఎస్సై నైనాల నగేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంగారం మండల కేంద్రంలో ఎరువుల, పురుగుమందుల దుకాణాలను జిల్లా సహాయ వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావుశనివారం తనిఖీ చేశారు.




ప్రజా గొంతుక/న్యూస్ (గంగారం)

ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ దుకాణదారులు విత్తనాలు, ఎరువులు విక్రయిస్తున్నప్పుడు రైతులకు కచ్చితంగా ఒరిజినల్ రసీదును ఇవ్వాలని ప్రభుత్వం అనుమతించిన విత్తనాలనే అమ్మాలని సూచించారు. స్టాక్ బోర్డు పై వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. బిల్ బుక్కులను, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఎరువుల గోదాములకు వెళ్లి ఏ ఏ ఎరువులు ఎంత స్టాక్ లో ఉన్నాయని తనిఖీ చేశారు. దుకాణదారులు ఎరువులు, పురుగుమందులు,విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠినమైన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాంబాబు, ఏఈవోలు పాల్గొన్నారు

# సీనియర్ పాస్టర్ రెవ. డా. సి. మోజెస్ ఐజయ్య ఇక లేరు

ప్రార్థివ దేహానికి పూల మాల వేసిన క్రైస్తవ నాయకులు
సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్





ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సూర్యాపేట రూరల్ మండల కేంద్రం నందు టేకుమట్ల గ్రామంలోనీ సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ - సీనియర్ పాస్టర్ మరియు సంఘకాపరి రెవ. డా. సి. మోజెస్ ఐజయ్య ప్రార్థివ దేహానికి పూల మాల వేసిన సూర్యాపేట నియోజకవర్గ క్రైస్తవ నాయకులు, పాస్టర్స్ విశ్వాసులు.సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ పాస్టర్ మోజెస్ ఐజయ్య మరణ వార్త ఎంతో బాధాకరం అని, గొప్ప దైవజనుని కోల్పోయినామని,వారు బ్రతికినంత కాలం తెల్లని వస్త్రాలు ధరించారని,టేకుమట్ల గ్రామంలో టీచర్ వృత్తిలో ఉండి దేవుని పరిచర్య నిమిత్తం ప్రత్యేకింపబడి టేకుమట్ల గ్రామంలో మందిరం కట్టి చుట్టూ ప్రక్కన అనేక గ్రామాలలో,రామచంద్రపురం రత్నాపురం,సోదిపేట పిల్లల మర్రి,ఇంకా అనేక తండాలు గ్రామాల్లో యేసుక్రీస్తు నిజ దేవుడని ప్రకటిస్తూ బీదలకు, పేదలకు, విద్యను ప్రోత్సహం అందించి, యువత ను ఉద్యోగాలలో స్థిర పడటానికి ఎంతో సహాయం చేస్తూ టేకుమట్ల తో పాటుగా అనేక గ్రామాల్లో మందిరాలు కట్టుటకు పురికొల్పిన గొప్ప దైవజనులు వీరి గురించి ఎంత చెప్పినా తక్కువే అని అన్నారు.ఈ కార్యక్రమం లో తెలంగాణా రాష్ట్ర క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ ఇరుగు సంసోన్,పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్,చార్లెట్ హోం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు,సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్, నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్,పట్టణ ప్రధాన కార్యదర్శి పాస్టర్ ధరవత్ లాకు నాయక్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొజ్జ ప్రశాంత్ కుమార్,సీనియర్ పాస్టర్ రెవ గుంటూరు బాబురావు,చివ్వేంల మండల అధ్యక్షులు రెవ. గుగులోత్ బాలాజీ నాయక్,రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల క్రిస్టోఫర్,బ్రదర్ సి. హెచ్. అబ్రాహాము, పాస్టర్ కోర్నెలి పాల్,పాస్టర్ ధరవత్ సంసన్ నాయక్,వంగూరి దానియేలు తదితరులు పాల్గొన్నారు

# సుజాత మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నిబద్ధత.నిజాయితీ కలిగిన కార్యకర్తను కోల్పోయాం
తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి

నిబద్ధత. నిజాయితీ కలిగిన చురుకైన కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ కోల్పోయిందని సుజాత మృతి తమ పార్టీకి తీరని లోటని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని వైయస్సార్ నగర్ కాలనీకి చెందిన చింతల సుజాత శనివారం ఉదయం అదే ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందింది. మృతి విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో చురుగ్గా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయంలో కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఆమె మృతి తనను కలచి వేసిందని పేర్కొన్నారు. సుజాత ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నట్లు పేర్కొన్నారు.మృతదేహాన్ని నివాళులు అర్పించిన దయాకర్ రెడ్డి.సుజాత మృతి విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# మానవత్వం లేని ప్రభుత్వం నడుస్తోంది

మహబూబ్‌నగర్ నుంచే మరో ఉద్యమం కేసులకు భయపడం బీఅర్ఎస్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-



రాష్ట్రంలో ఏ మాత్రం మానవత్వం లేని ప్రభుత్వం నడుస్తోందని బీఅర్ఎస్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు విమర్శించారు.బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తను కొట్టడాన్ని ప్రశ్నిస్తూ పోలీస్ స్టేషన్ ముందు నిరసన తెలిపితే మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో సహా మొత్తం 19 మందిపై కేసులు నమోదు చేశారని దుయ్యబట్టారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమను రాజకీయంగా ఎదుర్కోలేకనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, ఇలాంటి కేసులకు భయపడే ప్రసక్తి లేదన్నారు. త్వరలో మహబూబ్‌నగర్ నుంచే మరో ఉద్యమం ప్రారంభం కాబోతుందన్నారు. సోషల్ మీడియా కార్యకర్తను ఎందుకు కొట్టారని అడిగేందుకు వెళ్లిన మాజీ మంత్రి తో పాటు తమ నాయకుల పైనా అక్రమంగా కేసు నమోదు చేశారని బీఅర్ఎస్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు విమర్శించారు. కాగా, బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తపై అక్రమ కేసు బనాయించి.. కొట్టారంటూ గతవారం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేపట్టాయి. ఈ నేపథ్యంలో పోలీసుల విధులకు ఆటంకం కలిగించారంటూ అదే రోజు 19 మంది బీఆర్ఎస్ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇలాంటి కేసులకు భయపడే నాయకులు,కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో లేరని ప్రభుత్వానికి గుర్తు చేశారు.

# కెంద్ర టెలికాం అడ్వైజర్ మెంబర్ గా ఘనపూర్ వెంకటయ్య గౌడ్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):




వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు జిల్లా మాజీ కార్యదర్శి ఘనపూర్ వెంకటయ్య గౌడ్ కు కేంద్ర ప్రభుత్వం టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్గా నామినేటెడ్ పదవి రావడం పట్ల మండల బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు కరణం ప్రహ్లాద్ రావు, జానకిరామ్ చౌహన్,కాటన్ పల్లి అంజయ్య,మైపాల్ తదితరులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ నాపైన నమ్మకంతో విశ్వాసంతో ఈ పదవి ఇచ్చినందుకు పార్టీల స్థాపన నుంచి నేటి వరకు పనిచేసినందుకు సంతోషిస్తున్నానని అన్నారు.అదేవిధంగా ఈ పదవి రావడానికి ఎంతో కృషి చేసిన చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డికి,జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డికి కరణం ప్రహ్లాద్ రావుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్,ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు సంఘ్యం లక్ష్మయ్య,రాజు,సాయన్న, తదితరులు ఉన్నారు.

# ఏడీఈ,కార్యాలయంలోవిద్యుత్, వినియోగదారుల దినోత్సవం...

సయ్యద్ చిన్న మక్బుల్ పాషా.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

విద్యుత్,వినియోగదారులదినోత్సవంసందర్భంగా 03.11.2024 న, ఆదివారం ఉదయం 10:00 గంటల నుంచి అలంపూర్,చౌరస్తావిద్యుత్,ఏడీఈకార్యాలయంలోవిద్యుత్,వినియోగదారులకుసంబంధించిన "కన్స్యూమర్స్ డే"కార్యక్రమంనిర్వహిస్తున్నట్లుఏడిఈ,సయ్యద్ చిన్నమగ్బూల్ భాష పత్రికాప్రకటనలోతెలిపారు. ఈకార్యక్రమానికిఅలంపూర్ సబ్-డివిజన్ కు చెందినఏఈలుమరియు ఇతర అధికారులు హాజరవుతారు. కావున విద్యుత్ సంబంధిత సమస్యలుఉన్నవిద్యుత్,వినియోగదారులు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై, వారి సమస్యలనుఅధికారులకుతెలియజేసి,కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఏ డి ఈ సయ్యద్ చిన్న మబ్బుల్ భాష తెలియజేశారు.



# వార్షిక తనిఖీల్లో భాగంగా మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్ ఆకస్మిక తనిఖీ.

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విజుబుల్ పోలిసింగ్ కీలకం.విజుబుల్ పొలిసింగ్ ద్వారా ప్రజలకు సేవలు అందించాలి.సిబ్బంది తరచు గ్రామాలలో పర్యటిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించాలి.ప్రజలకు అన్ని విధాల రక్షణ, భద్రత కల్పించాలి.మెదక్ జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.

ప్రజా గొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి):





శనివారంరోజు జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ గారు మెదక్ రూరల్ సర్కిల్ పరిదిలోని మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ మరియు సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ గారు అధికారులకు పలు సూచనలు చేస్తూ.. నేరాలను నియంత్రించడంతో పాటు, శాంతి భద్రతలపై ప్రజలకు నమ్మకం కలగాలంటే విజుబుల్ పోలీసింగ్ తోనే సాధ్యపడుతుందని శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విజుబుల్ పోలిసింగ్ కీలకం అని, విజుబుల్ పోలీసింగ్ లో భాగంగా విలేజ్ పోలీస్ అధికారులు, పెట్రో కార్, బ్లూ కోల్ట్ సిబ్బంది తరచు గ్రామాలను పర్యటిస్తూ ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించాలన్నారు. అనంతరం జిల్లా ఎస్.పి శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్ గారు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాలు, సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు పెండింగ్లో తీవ్రమైన నేరాల సి.డి ఫైల్స్, స్థిరాస్థి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాదపుర్యకంగా వుంటూ వారి యొక్క సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల మద్యే ఉంటూ పోలీసు స్టేషన్ లో పని చేస్తున్న పోలీసుల పాత్రే కీలకంగా ఉంటుందని తెలిపారు, కాబట్టి సిబ్బంది పోలీసు స్టేషన్ లోని ప్రతి గ్రామం గురించి అవగాహాన కల్గివుండాలని, ప్రజలతో మమేకమై, ప్రజలకు మరింత చేరువ అవడానికి కమ్యూనిటీ పోలిసింగ్ మరియు ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానన్ని అమలు పరచాలని, అదేవిదంగా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీసులకు సూచించారు, నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞాణ%శీ%ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, కేసుల దర్యాప్తులలో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ పద్ధతులను పాటించాలని అన్నారు. పోలిస్ స్టేషన్ పరిధిలో గస్తీ వాహనాలను నిరంతరం గస్తీలో తిప్పాలని, బీట్లు మరియు పెట్రోలింగ్ సక్రమంగా నిర్వహించాలని అన్నారు. స్టేషన్ రికార్డులను, పరిసరాలను, శుభ్రంగా ఉంచాలని తెలిపారు, జిల్లాలో పటిష్టమైన పోలీసు వ్యవస్థ ఉంటుందని, ప్రజలకు అన్ని విధాల రక్షణ, భద్రత ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిఎస్పీ. శ్రీ. ప్రసన్న కుమార్, మెదక్ రూరల్ సిఐ శ్రీ. రాజశేఖర్ రెడ్డి , మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ శ్రీ. మురళి , సింబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి



మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని బండవెలికిచర్ల గ్రామంలో పరిగి ఎమ్మెల్యే చేరువతో ఉప్పులాంచీ కాంకంటి,నయమద్ బాబాకు సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ ఎఫ్ చెక్కులు గొప్ప వరమని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సీఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు పిల్లి నారాయణ,యూత్ అధ్యక్షులు మావురుగాల ప్రభు, గ్రామ పెద్దలు మహిపాల్ రెడ్డి, ఊరడి ఎల్లప్ప,కూర చెన్నప్ప, జన్నల శ్రీనివాస్ రెడ్డి,చెంచు అంజయ్య,చెంచు రాములు,చెంచు మహేందర్,లకాకుల రవికుమార్, ఎండి ఇమ్రాన్,రాకొండ బిచ్చయ్య,నరసింహారెడ్డి,నూరుద్దీన్,కావాలి రాములు,బోయ చంద్రయ్య,ఎండి ఆశ్యం,కాంగ్రెస్ పార్టీ సలహాదారులు మాసగల రాములు,తదితరులు ఉన్నారు.

## యాదవ సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మల్లయ్యను సన్మానించిన కమిటీ సభ్యులు



ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :

యాదవ సంఘం నూతన అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా బయ్య మల్లయ్య యాదవ్ కు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూలమాలవేసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా 2024-2026 వరకు బయ్యా మల్లయ్య యాదవ్ ను కమిటీ సభ్యులు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా వావిల్లా రేనయ్య యాదవ్,గొడుగు మోహనయ్య యాదవ్,కార్యదర్శిగా జబ్బు విజయ్ యాదవ్,సహాయ కార్యదర్శులుగా బద్దెల వెంకటయ్య యాదవ్,గొడుగు శ్రీశైలం యాదవ్, కోశాధికారిగా దుద్దు రాజేష్ యాదవ్,సలహాదారులుగా వావిల్లా మల్లయ్య యాదవ్,మేడమోని నిరంజన్ యాదవ్,ఏపూరి రాములు యాదవ్, వావిల్లా సలయ్య యాదవ్ ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 6 నుంచి సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే జరుగుతుంది...

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ . కే గార్డెన్స్ లో పెద్దపల్లి డిసిసి అధ్యక్షులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ రాజ్ ఠాకూర్ తో కలిసి కుల గణన సమగ్ర కుటుంబ సర్వే పై పెద్దపల్లి జిల్లా స్థాయి విస్తృత మరియు రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై సమగ్ర కుల గణన ద్వారా ఇంటింటి సర్వే అవశ్యకతను అలాగే ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీల విధంగా కుల గణన చేసి ఎన్రోల్మెంట్ అధికారులతో ప్రతి ఇంటికి గడప కి వెళ్లి సమగ్ర సర్వే అంశాలను నాయకులకు, కార్యకర్తలకు వివరించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు అనంతరం ఎమ్మెల్యేలు పలు కుల సంఘాల నాయకులు, మేధావులు కుల గణన పట్ల సలహాలను సూచనలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ల చైర్మన్లు ఈర్ల స్వరూపా, మినుపాల ప్రకాష్ రావు, పట్టణ కౌన్సిలర్లు, రామగుండం కార్పొరేటర్లు, మంథని నాయకులు, మాజీ జెడ్పిటిసిలు పలు కుల సంఘాల నాయకులు , సభ్యులు, మహిళా సోదరీమణులు, మరియు పెద్దపల్లి, రామగుండం, మంథని, ధర్మపురి నియోజకవర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ సర్వీస్ ఎక్సలెంట్ డాక్టర్ అవార్డు గ్రహీత ఐఎన్ టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్న





ప్రజాగొంతుక న్యూస్ హుజూర్ నగర్

హుజూర్ నగర్ మండల రేషన్ డీలర్లు అధ్యక్షులు ఇట్టిమల్ల సువార్త మధు కార్యదర్శి రాగం లింగయ్య ఆధ్వర్యంలో మండల రేషన్ డీలర్లు హైదరాబాద్ కు చెందిన ఇందిరా కళావేదిక ఫ్రెండ్స్ మినిస్ట్రీ వారి సోషల్ సర్వీస్ ఎక్సలెంట్ డాక్టర్ అవార్డు గ్రహీత ఐఎన్ టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ ని శాలవతో సత్కరించి అభినందన తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హుజూర్ నగర్ మండల రేషన్ డీలర్లు ధనమూర్తి అజమతుల్లా, విజయ్ కుమారి, నాగేశ్వరరావు, శివ లీలా సుబ్బరాజు వీరమ కాశయ్య వీరలక్ష్మి అచ్చిరెడ్డి సత్యవతి ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## కిలోకు100 గ్రాముల నుంచి 150 గ్రాముల తరుగు.

ప్రజాగొంతుక న్యూస్ హుజుర్ నగర్ నవంబర్ 02






ట్రేడర్స్,కిరాణా షాపులు, కూరగాయల మార్కెట్ లలో ఎలక్ట్రానిక్ కాంటాల పేరుతో దోపిడి చేస్తున్న వ్యాపారులు. ఖమ్మం కాటన్ మీల్, మిర్చి యార్డ్ లలో ఎలక్ట్రానిక్ చిప్స్ అమర్చి రిమోట్ కంట్రోల్ తో ఆపరేట్ చేస్తున్నారని దీని ద్వారా రైతులు నష్టపోతున్నారని అధికారులు తనిఖీలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కిరాణా, సూపర్ మార్కెట్, వెజిటేబుల్ మార్కెట్లలో మోసాలు జరుగుతూనే ఉన్నాయి. స్థానికంగా అధికారులు ఉన్నారా లేదా అనేది అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. మామూళ్ళకు అలవాటు పడి తనిఖీలు చేయడం మరిచిపోయారని విమర్శలు ఉన్నాయి. ఇప్పటివరకు కాటన్ మిల్ ఇండస్ట్రీలలో తనిఖీలు చేపట్టిన సందర్భాలు లేవు. కనీసం కిరాణా షాపు, సూపర్ మార్కెట్, కూరగాయల మార్కెట్లలో కూడా తనిఖీలు లేవు... గతంలో కూరగాయలు ఇతర సరుకులు కొనుగోలు చేసినప్పుడు కొసరు, మొగ్గ అని అడిగితే వ్యాపారులు కాస్తంత ఎక్కువ తూకం ఇచ్చేవారు. ప్రస్తుతం తక్కెడలు పోయి వాటి స్థానంలో డిజిటల్ కాంటాలు వచ్చాయి. దీంతో పక్కాగా తూకం వేస్తున్నారు. ప్రతిదీ బంగారంలా భావిస్తున్నారు. రాళ్ల కాంటాలతో హెచ్చు తగ్గులు ఉంటాయని ప్రతి ఒక్కరికి తెలిసిందే. కాని ఎలక్ట్రానిక్ కాంటాల్లో కూడా ఎక్కువ మోసం జరుగుతుంది.

## ధాన్యం రవాణాకు ఇబ్బందులు లేకుండా చర్యలు...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :







జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం రవాణాకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా అవసరమైన వాహనాలు సమకూర్చాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం రవాణా పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం రవాణా కోసం అవసరమైన మేర వాహనాలను సమకూర్చాలని కలెక్టర్ సంబంధిత ఏజెన్సీలను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ వాహనాలు లేకపోవడం వంటి ఇబ్బందులు రావడానికి వీలులేదని, టెండర్ లో సూచించిన నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు.ధాన్యం రవాణా సంబంధించి వాహనాలు అందుబాటులో లేవని తన దృష్టికి ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని, వాహనాల సరఫరాకు ఇబ్బందులు ఉంటే ఇప్పుడే టెండర్లు రద్దు చేసుకోవాలని, టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు అవసరమైన వాహనాలు ఎప్పటికప్పుడు సరఫరా చేస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం రవాణా జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి:: ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు నవంబర్ 2: నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం జిల్లా కేంద్రం లో, నూతన మెడికల్ కళాశాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో ముందుగా మెడికల్ కళాశాల లో క్లాస్ రూమ్స్, లెక్చర్ హాల్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ రూమ్, లైబ్రరీ, ల్యాబ్, హాస్టల్, మెస్, టాయిలెట్స్ లలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మెడికల్ కళాశాలలో తరగతులు కావాల్సిన అవసరమైన వసతి సౌకర్యం సమకూర్చాలని కలెక్టర్ సూచించారు. ఒకసారి కళాశాల తరగతులు ప్రారంభించిన తర్వాత మళ్లీ ఎలాంటి సమస్య ఉత్పన్నం కాకూడదని ఆయన తెలిపారు. తరగతులకు సరిపడా ఫర్నిచర్ వచ్చిందా? ఇంకా ఏమైనా అవసరం ఉంటే సమకూర్చాలని, ప్రాక్టికల్స్ తరగతులను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. నర్సింగ్ కళాశాలకు కావల్సిన మొదటి బ్యాచుకు 2 రూములు, ల్యాబ్స్ పార్టేశన్ ఏర్పాటు చేయాలన్నారు. కళాశాల ఏ బి సి బ్లాకుల లో అన్ని పనులు పూర్తి 10 రోజుల్లో అప్పగించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఎం.ఐ.డి.సి. ఈ ఈ ప్రసాద్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మోహన్ లాల్, డి ఈ రాజశేఖర్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, వైస్ ప్రిన్సిపాల్ రాజమణి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సరిత తిరుపతయ్య





ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో

జూబ్లీహిల్స్, హైదరాబాద్ – దీపావళి సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ మరియు జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు మల్లు రవి కూడా ఉన్నారు. సరితమ్మ ముఖ్యమంత్రితో చర్చలలో పాల్గొంటూ, గద్వాల అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు, ప్రాజెక్టులు, మరియు సామాజికాభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. చీకట్లను తొలగిస్తూ గద్వాల ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. గత పదేళ్ల విధ్వంసపు పాలన తర్వాత, ప్రజాపాలన ద్వారా గద్వాల ప్రాంతంలో సంక్షేమం మరియు అభివృద్ధి వర్ధిల్లాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ తదితరులు కూడా పాల్గొన్నారు.

## మంథని లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :






శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. మంథని పట్టణంలోని శ్రీరామ్ నగర్ 4 వ వార్డు లో ఇంటింటి సర్వే సన్నద్ధత, వ్యవసాయం మార్కెట్ యార్డు, ఎం.సి.హెచ్ కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రి నీ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఇంటింటి సర్వే కోసం హౌస్ లిస్టింగ్ పక్కాగా చేపట్టాలని, వేరే బృందాలు సర్వే చేయాల్సి వచ్చిన ఎటువంటి ఇబ్బందులు రాకుండా మ్యాపింగ్ ఉండాలని కలెక్టర్ సూచించారు. ఒక ఇంటిలో రెండు కుటుంబాలు ఉంటే వేర్వేరుగా వివరాలు సేకరించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్లు, గన్ని సంచులు అందుబాటులో ఉంచుకోవాలని, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం ఎక్కడ నష్టపోకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. మంథనిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, ఆయుష్మాన్ భారత్ కు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ రోగులకు అందుతున్న సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్ వివరాలను కలెక్టర్ పరిశీలించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా అవసరమైన మేర మందులను ఎప్పటికప్పుడు పంపాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలోని రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. జనరల్ వార్డ్, ఎక్స్ రే రూమ్ లను కలెక్టర్ పరిశీలించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. అనంతరం గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించారు. ఆసుపత్రిలో చేపట్టిన రిన్నోవేషన్ పనుల పురోగతి తనిఖీ చేసి సకాలంలో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, తహసిల్దార్ రాజయ్య ,మున్సిపల్ కమిషనర్ మనోహర్, రామగుండం తహసిల్దార్ కుమార స్వామి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలి

సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించాలి – కులాల వివరాలు నమోదు చేయించాలి

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: కాంగ్రెస్ పార్టీ జాతీయ



నాయకురాలు సోనియా గాంధీ, ఎఐసిసి నాయకులు రాహుల్ గాంధీ, ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల ప్రకారం సూర్యాపేట జిల్లా లో నవంబర్ 6 వ తేది నుండి నిర్వహించే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సర్వేను విజయవంతం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు శనివారం సాయంత్రం డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే , డిసిసి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల, బడుగుల సంక్షేమం కోసం, రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అనేక విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చిందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర లో సమగ్ర కుల గణన చేస్తామని హామీ ఇచ్చారని, కామారెడ్డి లో బిసి డిక్లరేషన్, వరంగల్ సభలో ఇచ్చిన హామీ రైతు డిక్లరేషన్ కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి వుందని ఆయన అన్నారు. సమగ్ర కుల గణన సర్వేలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గ్రామంలో ఇంటింటికి వెళ్లి సర్వే చేయడానికి వచ్చిన ఎన్యూమరేటర్ లకు సహకరించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ కులం నమోదు చేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సర్వే చాలా ముఖ్యమైనదని, సిఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, పార్టీ సూర్యాపేట పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, పిసిసి డెలిగేట్ లక్ష్మారెడ్డి, సూర్యాపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల జిల్లా నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# గజ్జె కట్టి పాటలు పాడిన ఉద్యమ కళాకారులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

ఉత్తర తెలంగాణ మహిళ కళాకారుల కన్వీనర్ వైద్యుల రజిత రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 02



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ కళాకారులకి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఉత్తర తెలంగాణ మహిళా కళాకారుల కన్వీనర్ వైద్యుల రజిత రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమ కళాకారుల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పల్లెల్లో కళాకారులం గొంతు విప్పి, గజ్జె కట్టి, ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలక పాత్ర పోషించామని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ ఉద్యమ కళాకారులని, పక్కకు పెట్టి ఉద్యమంలో పాల్గొని వారికి ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. నిజమైన ఉద్యమ కళాకారులను గుర్తించి, ఉద్యమ సమయంలో పాల్గొన కళాకారులకి న్యాయం చేయాలని, ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం, మాట నిలబెట్టుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకి న్యాయం చేయాలని కోరారు. ఉద్యమ కళాకారులం కోర్టుకెళ్లిన కూడా న్యాయం జరగలేదని తెలిపారు. సాంస్కృతిక సారథిలో 1000 ఉద్యోగాలు ఇవ్వాలని, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ ద్వారా 10 లక్షల సబ్సిడీ రుణం ఇవ్వాలని, ఉద్యమ వృద్ధ కళాకారులకి 25 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని, ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ రైల్వే స్టేషన్ దగ్గర, బాపూజీ హాల్ లో ఉదయం 11:00 గంటలకి ఈ నెల 5న జరిగే వరంగల్ ఉమ్మడి జిల్లా ఉద్యమ కళాకారుల సదస్సుని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమ కళాకారుల పోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, ఉద్యమ కళాకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ యెల్లా పోశెట్టి, ఇతర ఉద్యమ కళాకారుల విభాగానికి చెందిన కళాకారులు పాల్గొంటారని తెలిపారు.

## దివ్యాంగులకు సహాయ ఉపకరణాల ఉచిత పంపిణీ కోసం నిర్ధారణ క్యాంపుల నిర్వహణ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు ప్రత్యేక నిర్ధారణ శిబిరాలను నవంబర్ 5, 6 ,7 తేదీలలో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 5న పెద్దపల్లి మున్సిపాలిటీ– రూరల్, సుల్తానాబాద్, జూలపల్లి ,ఎలిగేడు ,ధర్మారం ,కాల్వ శ్రీరాంపూర్ ,ఓదెల మండలాలకు చెందిన దివ్యాంగులకు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో, నవంబర్ 6న మంథని మున్సిపాలిటీ %డ% రూరల్, ముత్తారం రామగిరి, కమాన్ పూర్ మండలాలకు చెందిన దివ్యాంగులకు మంథని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో, నవంబర్ 7న రామగుండం ,పాలకుర్తి, అంతర్గాం మండలాల చెందిన దివ్యాంగులకు గోదావరిఖని సింగరేణి ఆర్జి 1 కమ్యూనిటీ హాల్ లో ప్రత్యేక నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. శారీరక దివ్యాంగులకు, బదురులకు ,అందులకు మానసిక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్, మూడు చక్రాల రిక్షా, వీల్ చైర్, చంక కర్రలు చేతి కర్రలు, శ్రవణ యంత్రాలు, అందులకు ప్రత్యేక మొబైల్ ఫోన్లు, చేతి కర్రలు, ప్రత్యేక మానసిక దివ్యాంగుల కిట్ మొదలైన ఉపకరణాలు అలింకో సంస్థ ద్వారా అర్హులకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్ పొందుటకు 80% వైకల్య , ఇతర ఉపకరణాలకు 40% వైకల్యం ఉండాలని అన్నారు. దివ్యాంగులు క్యాంపులకు హాజరయ్యే సమయంలో తమ వెంట యు డి ఐ డి కార్డు లేదా యు డి ఐ డి కార్డు నమోదు రసీదు జిరాక్స్, ఆధార్ కార్డు సదరం ధ్రువీకరణ పత్రం, మండల తాసిల్దార్ పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, వైకల్యం కనిపించే విధంగా 2 ఫోటోలు తీసుకుని క్యాంప్ నిర్వహించే ప్రదేశంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల లోపు హాజరుకావాలని తెలిపారు . నవంబర్ 5, 6 తేదీలలో హాజరు కాని దివ్యాంగులు నవంబర్ ఏడో తేదీన గోదావరిఖని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో నిర్వహించు ప్రత్యేక క్యాంపుకు హాజరు కావచ్చుని, యు డి ఐ డి కార్డు లేని దివ్యాంగులు వెంటనే %ప్ట్రజూం://ఱఱఱ.ంఋఱజశ్రీఖఎఋఅఋతీ౦.స్త్రశీజ.ఱఅ% లో దరఖాస్తు చేసుకొని రసీదు తమ వెంట తీసుకుని రావాలని, ఇతర వివరాలకు 9440852495, 7013755418 ఫోన్ నెంబర్ లకు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పశువులకు గర్భకోష శిబిరం

ప్రజా గొంతుక నవంబర్ 2 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి




అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామ పంచాయతీ పరిధిలో నర్సాపురం గ్రామం లో శనివారం నాడు వైరా పశు గానాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో 25 దూడలు,100 పశువులు తీసుకొని రాగ ములకలపల్లి మండల పశు వైద్యులు డాక్టర్ పి రామకృష్ణ వాటికి గర్భకోశ చికిత్సలు నిర్వహించదం జరిగింది. అనంతరం పాడి రైతులకు పశువులకు సంబంధించిన వ్యాధి నిరోధక మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా రైతులకు జబ్బుల నివారణ పాడి పశువుల పెంపకం లో మెలుకువలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైరా సూపర్ వైజర్ చెన్నయ్య,గోపాల మిత్రలు రాజేందర్ ప్రసాద్ మడకం నరేష్,పాగి చిలకరావు,కీసరి రాముడు తేజావత్ సతీష్,జీవ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులు టాస్క్ ట్రైనింగ్ నీ సద్వినియోగం చేసుకోవాలి

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ కేంద్రంలో మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు నవంబర్ 4 తారీఖు నుంచి ప్రారంభమవుతాయని, ఆసక్తిగల యువతీ యువకులు టాస్క్ రీజనల్ సెంటర్ లో క్లాసులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు.టాస్క్ అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను అందించే లక్ష్యంతో పరిశ్రమలకు %ఽ% అకాడెమియా మధ్య సమన్వయాన్ని తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన లాభాపేక్ష లేని సంస్థ టాస్క్.పెద్దపల్లి రీజినల్ సెంటర్ లో నవంబర్ 4 నుండి మొదటి బ్యాచ్ డిగ్రీ / బిటెక్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం పేరు నమోదు చేసుకొని, తరగతులకు హాజరు కావాలని టాస్క్ రీజినల్ హెడ్ సవీన్ రెడ్డి తెలిపారు.టాస్క్ ద్వారా కనీసం 10 రోజులు సాఫ్ట్ స్కిల్స్ , ఇంటర్వ్యూ స్కిల్స్, ఐటీ స్కిల్స్ పై శిక్షణ పూర్తి అయిన తరువాత ఉద్యోగ అవకాశాన్ని కల్పించడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.మరిన్ని వివరాలకు తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ – టాస్క్ పెద్దపల్లి పాత ఎంపీడీఓ భవనం 7075522671సంప్రదించండి అని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెంలో ఏఐసీసీ ఆదేశానుసారం టీపీసీసీ సూచన మేరకు,ఆర్థిక,విద్యా ఉపాధి రాజకీయ మరియు కులగణన సర్వేపై అవగాహన జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశమునకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని శాసనసభ్యులు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,అశ్వారావుపేట జారే ఆదినారాయణ హాజరవుగా,వారితో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,మాజీ జెడ్పి చైర్ పర్సన్ కంచర్ల చంద్రశేఖర్లు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు,చిల్లలోని అన్ని మండలాల నుంచి విచ్చేసిన ముఖ్య నాయకులు కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

# కాసిందేవిపేట క్లస్టర్ లో, వరి ధాన్యం( సన్న రకాలు) కొనుగోలుపై, రైతులకు అవగాహన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు నవంబర్ 2: ములుగు మండలం, కాసిందేవిపేట గ్రామంలో, తెలంగాణ ప్రభుత్వం ఖరీఫ్ 2024 సీజన్ కి సంబంధించిన వరి సన్న రకం దాన్యము కొనుగోలు అవగాహన కార్యక్రమంలో, కాసిందేవిపేట క్లస్టర్ ఏ ఈ ఓ. అయేషా పర్వీన్ రైతులతో మాట్లాడుతూ, ఏ గ్రేడ్ ధాన్యానికి రూపాయలు 2320, సీ కామన్ రకాల ధాన్యానికి రూపాయలు 2,300 ఒక క్వింటా మద్దతు ధర నిర్ణయించడం జరిగినదనీ, అలాగే సన్న రకాల ధాన్యానికి రూపాయల 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా రైతులకు ఎఫ్ఏకు నియమాల ప్రకారం ఉన్న ధాన్యానికి సంబంధించిన టోకెన్ జారి చేస్తున్నామనీ అన్నారు. అందులో తేమ శాతం 17 లోపు ఉండాలనీ, ఇన్ ఆర్గానిక్ మేటర్ 1% లోపు, రంగు వెలసిన ధాన్యం 3%,పగిలిన ధాన్యం5%, లోపు ఉన్న దానికి టోకెన్స్ జారీ చేస్తారనీ అన్నారు. పిపిసి సెంటర్ల ద్వారా రైతుల ధాన్యము మద్దతు ధరకి కొనుగోలు చేయబడుననీ, అలాగే ఏఈవోలు తమ క్లస్టర్లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.

# అమరుల ఆశయ స్వప్నల బాటలో సాగుదాం

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్
మండల కార్యదర్శి కోర్స రామకృష్ణ
ప్రజా గొంతుక నవంబర్ 2 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి







అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం ముకమామిడి పంచాయితీలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల కమిటీ సభ్యులు శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అమరవీరుల సంస్మరణ సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్,పార్టీ ములకలపల్లి మండల కార్యదర్శి కోర్స రామకృష్ణ పాల్గొని గట్టగూడెం గ్రామంలో కణితి నాగేశ్వరావు స్థూపానికి నివాళులర్పించి మరియు ముకమామిడి గ్రామంలో తుర్సం కృష్ణ స్థూపానికి నివలర్పించడం జరిగింది.అనంతరం ఏర్పాటు చేసిన అమరవీరుల సభలో పాల్గొని మాట్లాడుతూ.కమ్యూనిస్టు ఉద్యమంలో ఎందరో తమ ప్రాణాలర్పించారు.తెలుగు మాగాణం మీద సాగిన వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగువేల మంది కమ్యూనిస్టు యూదులు వీరమరణం పొందారు అని.నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించి సంఘం సింగమై కదిలి,జమీందారీ,జగీర్ధారీ కోటలు కూల్చి,మూడువేల గ్రాములలో ఎర్రజెండా రాజ్యాన్ని స్థాపించింది.పదిలక్షల ఎకరాల భూమిని పంచి,వెట్టి చాకిరిని రద్దు చేసిన ఆ పోరాటం చారిత్రాత్మకమైనది.మట్టి మనుష్యులను విప్లవ యోధులుగా మలిచిన చరిత్ర దానిది.1951 నుంచి 1967 దాకా కమ్యూనిస్టు ఉద్యమంలో స్తబ్దత,అంతర్మధనం నడిచింది.లక్షల పరితుల 1967 లో నగ్జల్బరి రైతుల భూమి పోరాటం.11 మంది బలిదానం భారత వినిలాకాశంలో ఒక కొత్త మెరుపులను ఆవిష్కరించింది.నగ్జల్బరి,శ్రీకాకుళం,గోపి వల్లభాపూర్ తదితర ఎన్నో చోట్ల పోరాటలు బద్దలైనాయి.ఆ తర్వాత వాటి అనుభవాలను బైరిజు వేసుకుంటూ గోదావరి లోయ పోరాటం సాగింది.ఈ పోరాటాలన్నీ రివిజనిజం మీద, మితవాదం మీద ఆగ్రహంతో మరో కోసకు కొట్టుకపోయి అతివాద అవకాశవాద విధానాలకు బలయ్యాయి అని.ఎన్నో సంఘర్షణాలు–ఎన్నో అనుభవాలు.పీడిత ప్రజల అంకితభావం,ప్రజల కోసం ప్రాణాలు ఇవ్వడం ఒక విలువగా,విప్లవ తేజంగా భావించారు.యాభై అయిదు ఏళ్ల కాలంలో విప్లవ ఉద్యమం కోసం తమ ప్రాణాలర్పించారు.భారత విప్లవ ఉద్యమంలో,స్వతంత్ర ఉద్యమంలో, భగత్ సింగ్,ఆజాద్,అల్లూరి, కర్తార్ సింగ్ లాంటి వారు ఎందరో వీర కిశోరాలు తృణప్రాయంగా ప్రాణాలర్పించారు.ఇక నాగ్జల్బరి తరం లో కమ్రెట్స్ సత్యనారాయణ సింగ్,చారు మంజుందారీ, కాను సన్యాల్,దేవులపల్లి,తరిమెళ్ళ నాగిరెడ్డి,చంద్ర పుల్లారెడ్డి,కొల్లా వెంకయ్య,మాదాల నారాయణస్వామి.గోదావరి లోజ పోరాట వారదులుగా సరైన పంథా కోసం జీవితం అంతా శ్రమించిన కామ్రేడ్స్ రాయల సుభాష్ చంద్రబోస్,టీవీ కృష్ణ,కోట్ల రామ నర్సయ్య,రామచంద్రయ్య గడ్డం వెంకట్రామయ్య, అమరవీరులు పిట్ల ఎల్లయ్య,ఏనుగు అప్పయ్య విద్యార్థి ఉద్యమ నాయకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,శ్రీపాద శ్రీహరి లాంటి వారు ఎందరో అమరులయ్యారు ఒక్కరా... ఇద్దరా ఎన్నో వందల మంది ప్రాణార్పణ చేశారు అని ఆ అమర యోధులందరినీ పేరుపేరునా తలుచుకుందాం.నివాళులర్పిద్దాం.వారి త్యాగాలను గానం చేద్దాం. వారి బాటాను ఎంచుకుందాం.వారు ఆశించిన సోషలిస్టు రాజ్యం,ప్రజారాజ్య నిర్మాణం కోసం ప్రజలను వర్గ పోరాటాలలోకి,సామూహిక తిరుగుబాటులోకి సమీకరిద్దాం.ఈ పరిస్థితులలో విప్ల ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి శపదం పునాలి.ఉద్యమాలలో ప్రాణాలర్పించిన అమరులను యాది చేసుకోవడం మన బాధ్యత అని మాట్లాడారు.నవంబరు ఒకటి నుంచి నవంబర్ తొమ్మిది వరకు సంస్కరణ సభలు జరుపుకోవాలని మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శిలు కనితి వెంకటేశ్వర్లు తూర్సం భవాని,పైద కోటేశ్ కాకా బాబురావు సున్నం రాజులు,కొంద్రు శ్రీను కిసరి బాబురావు,దేవాళ్ళ దాసరి,కొంద్రు శ్రీను,దండా గోపాలరావు ఎస్.కె ఇబ్రహీం పాయం ముత్తయ్య,కణితి వీరస్వామి,గడ్డం వరప్రసాద్ పాయం రవి తదితరులు పాల్గొన్నారు.

# 40శాతం డైట్ కాస్మోటిక్ ఛార్జీల పెంపు


గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదు ఎన్.ఎస్.యు.ఐ
జిల్లా అధ్యక్షులు రామావత్ సంతోష నాయక్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



రాష్ట్రంలో గురుకులాలకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెరిగాయి. 40శాతం మేర పెంచినట్లు ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు రామావత్ సంతోష నాయక్ వెల్లడించారు. ఎన్నడు లేని విధంగా హాస్టల్, గురుకుల విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ 40శాతం పెంచారని గుర్తుచేశారు. శనివారం అచ్చంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు 40శాతం చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణకి ధన్యవాదాలు తెలిపారు. పెంచిన చార్జీలు అందుకోబోతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఇక హాస్టల్ విద్యార్థులు అర్థాకలితో అవస్థలు పడాల్సిన అవసరం లేదని చెప్పారు. పెంచిన చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లది, హాస్టల్ సిబ్బందిది అని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తుందని ప్రభుత్వం హామీ ఇచ్చారు.డైట్ చార్జీలు ఏడేళ్లుగా, కాస్మోటిక్ చార్జీలు గత 16 సంవత్సరాలుగా పెరగలేదని అన్నారు.ఏడు సంవత్సరాల క్రితం డైట్ చార్జీలు కొంచెం పెంచి.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుందని ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు రామావత్ సంతోష నాయక్ మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో విద్యా వ్యవస్థ నాశనమైందని అయన విమర్శలు చేశారు. విద్యా శాఖకు కేసీఆర్ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు. విద్యార్థుల బాధలు తెలిసిన రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఉద్ఘాటించారు. ఏడేళ్లుగా ధరలు విపరీతంగా పెరిగాయని.. అందుకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ చార్జీలు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు.డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకపోవడంతో పిల్లలు అర్ధాకలితో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లు కేసీఆర్ అధికారంలో ఉండి టాయిలెట్స్ కట్టలేదని..తాగునీరు, మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు. ఈ సమస్యలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పన కోసం ప్రత్యేక దృష్టి పెట్టారని అయన అన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి జరగనుందని వివరించారు.పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టాలని పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్,ఎన్.ఎస్. యు.ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి... రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన గోడౌన్ లను గుర్తించాలి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :






జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు సూచించారు.మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ,ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు.జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జరగా వద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ విడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ వేణు, సంబంధిత అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి
వనపర్తి జిల్లా ప్రజా గొంతుక



వనపర్తి జిల్లా జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం వరి కొనుగోలు అంశం పై రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ సివిల్ సప్లై డి.ఎస్. చౌహాన్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఈసారి అత్యధికంగా వరి ధాన్యం ఉత్తత్తి అయ్యిందని, రైతులు కష్టపడి పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేసే విధంగా వెంటనే అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. ఈసారి సన్న రకం ధాన్యానానికి రైతుకు బొనస్ గా క్వింటాలుకు 500 చెల్లించడం జరుగుతుందని, అందువల్ల సన్న రకం, దొడ్డు రకం వరి కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా ఏర్పాటు చేసి ధాన్యం సైతం వేరుగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సూచించారు. రానున్న కాలంలో చౌక ధర దుకాణాల ద్వారా సన్న రకం బియ్యం ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు సైతం భారీగా పెంచడం జరిగిందని తెలిపారు. మిల్లర్ల నుండి బ్యాంక్ అండర్ టేకింగ్ అగ్రిమెంట్ చేసుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో వరి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందనీ తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఫ్యాన్ లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, తమ శాతం సమస్యను తగ్గించేందుకు రైతులు వ్యవసాయ విస్తిర్ణాధికారి సూచనలు పాటించి వారు చెప్పినప్పుడే కోతలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. హర్వెస్టర్ ద్వారా కోతలు జరిగినప్పుడు 18-20 ఆర్.పి.యం పెట్టుకొని కోతలు చేసే విధంగా హర్వెస్టర్లను సూచించాలని తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. ఇర్ఫాన్, మార్కెటింగ్ శాఖ అధికారి స్వరన్ సింగ్, డి.పి.యం అరుణ, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థోపెడిక్ విభాగానికి ప్రత్యేక అభినందనలు తెలిపిన... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జిల్లా ఆస్పత్రిలో గణనీయంగా పెరిగిన ఆర్థో సర్జరీలు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్థో సర్జరీలు గణనీయంగా పెరిగాయని, దీనికి కృషి చేసిన ఆర్థోపెడిక్ విభాగాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ఇంతకు ముందు నెలకు సరాసరి 4 ఆర్థో సర్జరీ లు జరగగా, ఈ కేసులు గణనీయంగా పెరుగుతూ వచ్చి, ఆగస్ట్ నెలలో 29, సెప్టెంబర్ నెల లో 40, అక్టోబర్ నెల లో 51 సర్జరీలు జరగాయని కలెక్టర్ తెలిపారు. మన పెద్దపల్లి ఆసుపత్రిలో సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు డా. కుమార్, డా .శ్రీనివాస్ రెడ్డి, అందుబాటులో వున్నారని,ఎలాంటి క్లిష్టమైన ఆర్థో సర్జరీ ని సమర్థవంతంగా నిర్వహించడానికి సరిపడా నైపుణ్యం, అనుభవం ఆర్థో వైద్యులకు ఉందని అన్నారు.మన జిల్లా ఆస్పత్రిలో క్లిష్టమైన హై రిస్క్ కేసులను హ్యాండిల్ చేయగల మత్తు వైద్య నిపుణులు అందుబాటులో వున్నారని, కాళ్ళు వంకరగా పుట్టిన నవజాత శిశువు లకు సంబదించిన పొంశెట్టి క్యాస్టింగ్ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో జరుగుతుందని, ఇప్పటి వరకు 6 గురు నవజాత శిశువు లకు చికిత్స అందిచడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ఇందుకు కృషి చేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్ ను, ఆర్థో వైద్యులను,అనస్థీషియా వైద్యులను ,సంబంధించిన బృందం మొత్తాన్ని కలెక్టర్ అభినందించారు.ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఆర్థో విభాగానికి సంబంధించి సేవలను ప్రజలు అందరూ వినియోగించుకోగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

అంగన్ వాడి మరమ్మత్తు పనులలో వేగం పెంచాలి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులను త్వరగా పూర్తి చేసి సంబంధిత బిల్లులు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల మరమ్మత్తు , టాయిలెట్ల నిర్మాణానికి మంజూరు చేసిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పంచాయతీరాజ్ విభాగం ద్వారా చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ల నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్ బాబు, సంబంధిత అధికారులు,ఏ. ఈ .లు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వాన కాలం పండించిన ధాన్యం సేకరణ, కష్టం మిల్లింగ్ రైస్ (సి ఎం ఆర్) సకాలంలో చెల్లించేందుకు జిల్లా రైస్ మిల్లర్లు సహకరించాలి: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు నవంబర్ 2: ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరంలో, జిల్లా రైస్ మిల్లర్లతో, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 2024 -25 ధాన్యం సేకరణ, అలాగే కష్టం మిల్లింగ్ రైస్ విషయంలో పలు మార్పులు తీసుకు వచ్చిందని, ఇందులో భాగంగా, సన్న రకానికి 500 రూపాయల బోనస్ ఇవ్వడం, మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు పెంచడం, సిఎంఆర్ కేటాయింపుకు మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించడం వంటివి ప్రభుత్వం నుండి వచ్చిన కొత్త నియమాలని, వీటన్నిటిపై ఇదివరకే మిల్లర్లకు తెలియ జేయడం జరిగిందని, అందువల్ల వీటిని దృష్టిలో ఉంచుకొని మిల్లర్లు సాధ్యమైనంత వరకు 2024-25 దాన్యం సేకరణకు సహక రించాలని, అలాగే ధాన్యం డెలివరీ చేయడంలో, సి ఎం ఆర్ పై సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు దాన్యం కేటాయించిన 10 రోజుల్లో బ్యాంకు గ్యారంటీ సమర్పించేందుకు అండర్ టేకింగ్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఇందుకు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బాదం ప్రవీణ్ రైస్ మిల్లర్ల తరఫున మాట్లాడుతూ, సీఎంఆర్ సకాలంలో చెల్లించేందుకు మిల్లర్లకు అవసరమైన వసతులు కల్పించాలని, అలాగే 10 రోజులు ఉన్న బ్యాంకు గ్యారంటీ అండర్ టేకింగ్ సమయాన్ని 15 రోజులకు పెంచాలని, పెండింగ్ లో ఉన్న ట్రాన్స్పోర్ట్ బిల్లులు, మిల్లింగ్ చార్జెస్ చెల్లించాలని, ఇందుకు తాము ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎంఆర్ చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. అదే విధంగా బియ్యం చెల్లించే శాతాన్ని తగ్గించాలని మిల్లర్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వీటన్నిటిపై సమీక్షించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిల్లులకు ధాన్యం పంపించిన 15 రోజుల్లో మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించేందుకు సమ్మతించారు. ఆ విధంగా తక్షణమే అండర్ టేకింగ్ లు ఇవ్వాలని కలెక్టర్ కోరగా, రైస్ మిల్లర్లు అక్కడి కక్కడే జిల్లా కలెక్టర్ కు సమర్పించారు. అలాగే పెండింగ్ లో ఉన్న ట్రాన్స్ పోర్ట్ చార్జీలు,మిల్లింగ్ చార్జీలు చెల్లించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.ఈ సమావేశం లో ఆర్డిఓ వెంకటేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఫైజుల్ హుస్సేనీ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి, ఎల్ డి ఎం జయ ప్రకాష్, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పడి తూకంలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు- తునికలా కొలతల ఇన్స్పెక్టర్

ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గ ప్రతినిధి /బొమ్మలరామారం



వడ్ల కొనుగోలు కేంద్రాలను జిల్లా తూనికల కొలతల ఇన్స్పెక్టర్ కందగట్ల వెంకటేశ్వర్లు శనివారం మండలంలోని నాగినేనిపల్లి హాజీపూర్ మల్యాల గ్రామాలలో ఉన్న వడ్ల కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వడ్ల కొనుగోలు సకాలంలో చేయాలని వేయింగ్ మిషన్లు తూనికల కొలతల ఆఫీసర్ సర్టిపై చేసిన వాటిపైనే తూకం చేయాలని తూకం విషయంలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రైస్ మిల్లర్ యజమానులు తరుగు విషయంలో ఇబ్బందులు పెడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు అనంతరం మండలంలోని రైస్ మిల్లులను తనిఖీ చేశారు చీకటి మామిడిలో ఉన్న తిరుమలనాథ వే బ్రిడ్జి ను పరిశీలించారు పి ఎస్ సి ఎస్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించి సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అధికారులు పాల్గొన్నారు

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన... ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :






ఓదెల మండలం, ఉప్పరపల్లి, గోపరపల్లి, హరీపురం, లంబాడితండా, నాంసానిపల్లి, అబ్బిడిపల్లి, కొమిరే గ్రామాల్లో సింగిల్ విండో, ఐకెపి ల ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు సెంటర్లను శనివారం రోజున స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ,ఎలాంటి వడ్ల కటింగ్ లు లేకుండా ధాన్యం కొనుగోలు చేపించే బాధ్యత తనది అన్నారు. ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. సన్నవడ్లు వేసుకోమని చెప్పి రైతులను దివాలా తీయించింది బీఆర్ఎస్ కాదా అని ఆయన విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. అలాగే, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.5 వందల చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఎన్ని క్వింటాళ్ల సన్నవడ్లు అమ్మితే రైతులకు పరిమితి లేకుండా క్వింటాల్ కు రూ. 500 చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.నాణ్యమైన నిర్ణీత తేమతో కూడిన వడ్లను తీసుకువచ్చే బాధ్యత రైతులదని అన్నారు. సెంటర్లలో వడ్లను కాంట వేసిన అనంతరం రైతులు రసీదులు కొంది నిరంధిగా వెళ్లవచ్చని పేర్కొన్నారు. సెంటర్ల ఇన్చార్జిలు ఇలాంటి తేడాలు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది చేసేది లేదని స్పష్టం చేశారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ల పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు వల్ల వడ్ల కటింగ్ లకు స్థానం లేకుండా చేశామని చెప్పారు. ప్రజల ఆశీర్వాదం తమకు ఉన్నంతకాలం ఇదే పద్ధతిని కొనసాగిస్తామని చెప్పారు.. ఈ కార్యక్రమంలో పోత్కపల్లి సింగల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్లు మరియు మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు. మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు,ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్మాలి: వెంకటాపూర్(ములుగు) మండల పిఎ సిఎస్ చైర్మన్ కాసర్ల కుమార్.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు నవంబర్ 2: రైతులు దళారులను చూసి మొసపవద్దు రైతులు పండించిన పంట ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని అమ్మాలని పిఎసిఎస్ చైర్మన్ కాసర్ల కుమార్ అన్నారు. శనివారం వెంకటాపూర్ మండల కేంద్రంలో, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించగా, ఈ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా వెంకటపూర్ తాసిల్దార్ సదానందం హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని, ప్రతి గింజ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని అమ్మాలని తాసిల్దార్ అన్నారు. అలాగే రైతులు దళారులను చూసి మోసపోకుండా ప్రభుత్వ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని అమ్మితే ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని, ఏ గ్రేడ్ 23.60 కామన్ 2300 కింటాకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వీరగాని సీతారామ రావు .సీఈవో శంకరయ్య, డైరెక్టర్లు కొప్పుల ఐలు కొమురు, రామిల్ల రాజేందర్, ఇటుకల రాధమ్మ. రైతులు, హమాలీలు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించి తనిఖీ చేసిన జోగులాంబ జోన్ డి . ఐ.జి ఎల్.ఎస్. చౌహాన్ .....

## జిల్లా సాయుధ దళ పోలీసుల చేత గౌరవ వందనాన్ని స్వీకరించారు డి .ఐ .జి

**వనపర్తి జిల్లా: ప్రజా గొంతుక**



వార్షిక తనిఖీల్లో భాగంగా కొత్తకోట, వనపర్తి సర్కిల్ కార్యాలయాలు, కొత్తకోట,ఖిలాఘనపూర్ అమరచింత, పానుగల్ పోలీసు స్టేషన్లను, డి.ఎస్పి కార్యాలయం మరియు జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించి తనిఖీ చేసిన జోగులాంబ జోన్ డి . ఐ.జి ఎల్.ఎస్. చౌహాన్ ఐపీఎస్ సిసి కెమెరాలు, 5 ఎస్ ఫైల్స్ నిర్వహణ పరిశీలించిన డిఐజి వార్షిక తనిఖీల్లో భాగంగా ఈ రోజు శనివారం జోగులాంబ జోన్ డి.ఐ.జి ఎల్.ఎస్.చౌహాన్ ఐపీఎస్ ముందుగా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న డి,ఐ,జి ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.అనంతరం జిల్లా సాయుధ దళ పోలీసుల చేత గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కొత్తకోట సర్కిల్ కార్యాలయం, కొత్తకోట పోలీస్ స్టేషన్, ఖిలాఘనపూర్ పోలీస్టేషన్, ఆత్మకూరు సర్కిల్ లో అమరచింత పోలీస్టేషన్, వనపర్తి సర్కిల్ కార్యాలయం, పానుగల్ పోలీస్టేషన్, డిఎస్పి కార్యాలయాన్ని మరియు జిల్లా పోలీస్ కార్యాలయంను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తో కలిసి సందర్శించి ఆయా స్టేషన్ ల రికార్డ్స్ ను, పరిసరాలను మరియు పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను, జిల్లా పోలీస్ కార్యాలయం లో ఆయా సెక్షన్ అధికారుల రికార్డ్స్ ను తనిఖీ చేశారు. అందులో భాగంగా ముందుగా కొత్తకోట లోని సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్ , క్రైం డైజెస్టర్ రికార్డు , ప్రభుత్వ ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు.సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య ను పరిష్కరించేటట్లు చూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించేటట్లు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు చేపట్టాలని కొత్తకోట సీఐ, రాంబాబు కు సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు. కొత్తకోట పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను తదితర ప్రదేశాలను పరిశీలించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. వనపర్తిలో డి.ఎస్పి కార్యాలయ రికార్డ్స్ అయిన ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరాలు, తదితర అంశాలను డి. ఎస్పీ, వెంకటేశ్వరరావుని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో నిర్వహించే క్రైమ్ రిజిస్టర్, గ్రేవ్ కేస్ రిజిస్టర్ ,ఓ. ఈ రిజిస్టర్, మైనర్ పి. ఆర్ రిజిస్టర్, ఇన్స్పెక్షన్స్, విసిట్స్ రిజిస్టర్,ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్ రిజిస్టర్, టప్పల్ డెలివరీ రిజిస్టర్, సుపిరియర్ ఆఫీసర్స్ విసిట్స్ రిజిస్టర్ మరియు తదితర రిజిస్టర్ లను పరిశీలించారు. అలాగే షీ టీం పర్ఫామెన్స్ రిజిస్టర్ లను పరిశీలించి రికార్డుల మెంటేనేన్స్ నిర్వహణ ను పరిశీలించారు. అన్ని పోలీస్ స్టేషన్లు, సిర్కిల్ కార్యాలయంలో 5%ూ% అమలు తీరును, ఫంక్షనల్ వర్టికల్ నిర్వహణను పర్యవేక్షించాలని అన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ లలో నమోదు అయిన కేసుల పై తరచు ఎస్సై లు, సి ఐ లతో రివ్యూ సమావేశాలు నిర్వహించి పర్యవేక్షించాలని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేసేందుకు పోలీస్ అధికారులకు ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇవ్వాలని డిఎస్పీ కి తెలిపారు. జిల్లాలో తరచుగా పోలీస్ స్టేషన్ లను, సర్కిల్ కార్యాలయాలను విసిట్ చేసి పర్యవేక్షించాలని అన్నారు. అలగే వనపర్తి సర్కిల్ కార్యాలయం రికార్డ్స్, పానుగల్ పోలీస్ స్టేషన్, ఆత్మకూరు సర్కిల్ అమరచింత పోలీస్ స్టేషన్ రికార్డ్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయల సిబ్బంది, పోలీస్ స్టేషన్ ల సిబ్బందితో డి . ఐ.జి మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ నందు 5%ూ% ను ఎవరి పరిధిలో వారు నిత్యం అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, స్టాఫ్ కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చిపరిష్కరించుకోవాలని సూచించారు. మహిళ అధికారులకు రెస్ట్ రూమ్ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని , రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్ మరియు పాత నేరస్థుల పై నిఘా పెట్టాలని బ్లూ కోల్ట్స్ సిబ్బందికి అధికారులకు సూచించారు. గంజాయి ,గుట్కా గుడుంబా సరఫరా పై, గ్యాంబ్లింగ్ పై నిఘా ఉంచాలని అన్నారు. సి సి టి ఎన్ ఎస్ అప్లికేషన్ పై అందరూ అవగాహన కలిగి ఉండాలని, కమ్యూనిటీ పోలిసింగ్ మరియు ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానన్ని అమలు పరచాలని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, సిబ్బంది అందరూ బాధ్యత యుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయ తనిఖీలు జిల్లా పోలీస్ కార్యాలయ తనిఖీ కి వచ్చిన గౌరవ డి. ఐ.జి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయ పరిసరాలను పరిశీలించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ విభాగాలు అయిన ఎస్ బి.డి సి ఆర్ బి రికార్డులను, ఏ- సెక్షన్, బి- సెక్షన్ విభాగాల రికార్డులను, హెడ్ క్వార్టర్స్ కు సంభందించిన ప్లాటూన్ రికార్డ్స్, అడ్మిన్ స్టోరీ రికార్డ్స్, బెల్ ఆఫ్ ఆర్మ్స్ (ఆయుధాల) రికార్డ్స్ లను, ఎం టి సెక్షన్ రికార్డ్స్, హోం గార్డ్స్ రిజిష్టర్ లను మరియు డాగ్ స్క్వాడ్ రికార్డులను మరియు రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సంధర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో విభాగాల సిబ్బంది పని తీరును ఎస్పీ డి. ఐ. జి కి వివరించారు. కార్యాలయ సిబ్బందితో మాట్లాడుతు పోలీస్ సిబ్బంది సర్వీస్ కు సంబందించి వచ్చే విన్నపాల ఉన్నతాధికారుల ఆదేశాల పై ఎప్పటికపుడు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎస్పీ తీసుకుంటున్న చర్యలపై డి.ఐ.జి సంతృపి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి . వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వర రావు, సైబర్ క్రైమ్ డిఎస్పి, రత్నం, వనపర్తి సీఐ, కృష్ణ, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ , నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, లు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సైలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు





# సర్పంచుల చలో హైదరాబాద్ పోరుబాట కార్యక్రమం విజయవంతం చేయండి

ప్రజా గొంతుక/ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి /బొమ్మల రామారం



పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించాలని డిమాండ్ రాష్ట్ర సర్పంచుల %జేూాజ% అధ్యక్షుడు సూర్వి యాదయ్య గౌడ్ ఆదేశాల మేరకు ఈనెల 4న చేపట్టిన ఛలో హైదరాబాద్ పోరుబాట కార్యక్రమం విజయంతం చేయాలని బొమ్మలరామరం మండల అధ్యక్షుడు మెడబోయిన గణేష్, రాష్ట్ర కోశాధికారి పూడురీ నవీన్ గౌడ్ సర్పంచులకు పిలుపునిచ్చారు గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లు చెల్లిస్తామని నమ్మించి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. హైదరాబాదులోని బంజారాహిల్స్ పెద్దమ్మ గుడి వద్ద భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు అందుకు మండలంలోని సర్పంచులందరూ రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బట్కీర్ బీరప్ప, సర్పంచులు నోముల రాంరెడ్డి , దీరావత్ పాండు నాయక్ , ధీరవత్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

# క్రీడలలో విజయాలు సాధించిన కొలనూరు పాఠశాల...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొలనూరు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబంచారు. 9వ తరగత విద్యార్థినిలు ఆర్. శ్రావ్య శ్రీ అండర్ 17 బాలికల షాట్‌పుట్ జిల్లా ప్రథమ స్థానం, ఆర్. సౌమ్య శ్రీ అండర్ 14 బాలికల షాట్‌పుట్ జిల్లా ప్రథమ స్థానం, కె.అశ్విత అండర్ 17 బాలికల డిస్కస్ త్రో జిల్లా ద్వితీయ స్థానం,విజయం సాధించారు. ఈ విజయాలతో వారు పాఠశాల, మరియు గ్రామ గౌరవాన్ని పెంచారని పేర్కొంటూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిట్టూరి యేసుదాస్ విద్యార్థులను మరియు ఫిజికల్ డైరెక్టర్ పూరెళ్ళ సదయ్య ని అభినందించారు. ఇలాంటు విజయాలు మీరెన్నో సాధించాలని గ్రామస్థులు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ ఆశీర్వదించడం జరిగిది అని ఈ విజయం కొలనూరు గ్రామంలోని " మన ఊరు- మనబడి " సంఘం పెద్దలు మరియు సంభ్యుల సహకారం మరువలేనిది అంటూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



# నవంబర్ 4 న మీసేవ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :**

తెలంగాణ మీసేవ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మీసేవ సమస్యల పరిష్కారమే లక్ష్యం గా ఈ నెల 4 న హైదరాబాద్ లోని ఆర్ టీ సి కళాభవన్ లో నిర్వహిస్తున్న మీసేవ ఆవిర్భావ సభకు పెద్దపల్లి జిల్లాలోని ప్రతి మీసేవ నిర్వాహకుడు హాజరై సభను విజయవంతం చేయాలని తెలంగాణ మీసేవ ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నగునూరి శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఈ ఆవిర్భావ సభకు రాష్ట్ర ఐ.టీ మరియు పరిశ్రమల శాఖామాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథులుగా మరియు టీ జి టీ యస్ చైర్మన్,ఈ యస్ డీ కమిషనర్ ,టీ యస్ ఆన్లైన్,టీ జి టీ యస్ అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు.గత 13 సంవత్సరాలుగా మీసేవ కేంద్రాల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు.తమ ప్రధాన డిమాండ్ లైన కమిషన్ పెంపు,ఉచిత ఇంటర్నెట్,ఉచిత కరెంటు,ఉచిత స్టేషనరీ ,ఆరోగ్య భద్రత కార్డులు, సర్వీస్ ల పెంపు రాష్ట్ర ప్రభుత్వం పరిస్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం జేశారు.సోమ వారం నాడు మీటింగ్ ఉన్నందున అధికారులు, వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి : సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్.,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-11-2024 నుండి 01-12-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు